
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




మంగళవారం డిసెంబర్ 9 2025 | సంపుటి :03 | సంచిక :159 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

**•దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు**
**•విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు**




దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్),

పేజి 2లో

## 'బంకిం దా కాదు.. బంకిం బాబు':

## ప్రధాని ప్రసంగానికి అడ్డుపడిన తృణమూల్ ఎంపీ

**•వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ గురించి పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఈ ఘటన జరిగింది.**
**•ప్రధాని మోదీ ఆయనను పలుమార్లు బంకిం దా (దాదా) అని సంబోధించారు.**
**•దీనిపై తృణమూల్ ఎంపీ సౌగత్ రాయ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.**
**•బెంగాలీలో 'దా' అనేది సోదరుడిని సంబోధించడానికి వాడతారని, సాంస్కృతిక దిగ్గజానికి ఆ పదం సరికాదని పేర్కొన్నారు.**




వందేమాతరం పై చర్చ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకొంది. వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీని ప్రధాని బంకిం దా (దాదా) అని పలుమార్లు సంబోధించారు. అదే సమయంలో తృణమూల్ ఎంపీ సౌగత్ రాయ్ ప్రధాని 'దా' అని సంబోధించడంపై అభ్యంతరం చెప్పారు. సోదరుడు అనే సంబోధించేందుకు బెంగాలీ భాషలో 'దా' అని వాడతారని.. సాంస్కృతిక దిగ్గజానికి అటువంటి పదం వాడటం సరికాదని పేర్కొన్నారు. 'బంకిం బాబు' అని ప్రధాని సంబోధించాలని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని వెంటనే స్పందించారు. ఇకనుంచి బంకిం బాబు అనే సంబోధిస్తానని వెల్లడించారు.

పేజి 2లో

# హైదరాబాద్

## దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం








హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేజి 2లో

**ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం**
**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచేందుకు కలసికట్టుగా కృషి**
**రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం**
**ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ**
**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

## ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు: రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు



'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు . విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. పేజి 2లో

## ఒక్కరోజులో 7 లక్షల కోట్లు ఆవిరి.. భారీ నష్టాలకు కారణమేంటి?




2లో

## గ్లోబల్ కంపెనీలకు డెస్టినేషన్ హబ్‌గా భారత్:



హైదరాబాద్: దశాబ్ద కాలంగా భారత్‌కు విదేశీ పెట్టుబడులు భారీగా పెరిగాయని కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం పాటిస్తున్న పారదర్శకత, జవాబుదారీతనం వల్లే పెట్టుబడులు పెరిగాయన్నారు. ప్రపంచ కంపెనీలకు వేదికగా భారత్ మారిందన్నారు.

పేజి 2లో

## నిర్ణీత లక్ష్యాలతో తెలంగాణ ముందుకెళ్తోంది: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




హైదరాబాద్: నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకొని తెలంగాణ రాష్ట్రం ముందుకెళ్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలన్నదే లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. పేజి 2లో

## ఏజీఐడీసీ, విన్ గ్రూప్ సంస్థలతో కీలక ఒప్పందాలు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌నకు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు.

పేజి 2లో

# సంపాదకీయం

## : ప్రవాస టిబెటన్ల కవిత్వ ప్రతిఘటన

తల్లి గర్భం నుండి బయటకు రావడమే మొదటి వలస. ఇక ఆ తర్వాత జీవితంలో ఏదో ఒక రూపంలో వలస అనుభవంలోకి వస్తూనే ఉంటుంది. అయితే అన్ని వలసలూ ఒకటి కావు. కొన్ని కోరి తెచ్చుకున్నవి అయితే, మరికొన్ని నెట్టబడ్డ వలసలు...

తల్లి గర్భం నుండి బయటకు రావడమే మొదటి వలస. ఇక ఆ తర్వాత జీవితంలో ఏదో ఒక రూపంలో వలస అనుభవంలోకి వస్తూనే ఉంటుంది. అయితే అన్ని వలసలూ ఒకటి కావు. కొన్ని కోరి తెచ్చుకున్నవి అయితే, మరికొన్ని నెట్టబడ్డ వలసలు. రెండింటిలోనూ ఇబ్బందులున్నా, కోరి తెచ్చుకున్నాక భరించడం తప్ప మొర పెట్టుకునేందుకు ఆస్కారం లేదు. కానీ నెట్టబడ్డ వలసల్లో మొర పెట్టుకునేందుకు కూడా చాలనన్ని ఇబ్బందులు అడుగడుగునా ఎదురవుతూనే ఉంటాయి. ఇలాంటి సంఘర్షణామయ జీవితాలు మాతృభూమితో ఆ ప్రవాసుల బంధాన్ని మరింత బలపడేట్టు చేస్తాయి. ఎప్పటికైనా తిరిగి వెళ్ళే అవకాశం కోసం ఎదురుచూస్తూనే వారు జీవితాలను ఖర్చు పెట్టేస్తారు.

భారతదేశానికీ చైనాకూ మధ్యనున్న టిబెట్ 1950 దాకా పూర్తి స్వతంత్ర దేశం. 1950 నుండి టిబెట్‌ను చైనా ఆక్రమించింది. చైనా అణచివేతను భరించలేక 1959లో దలైలామా టిబెట్‌ని వదిలి భారత దేశం వచ్చి హిమాలయాల దిగువన ఉన్న ధర్మశాలలో తలదాచుకున్నారు. దలైలామాతో బాటు, వేలమంది టిబెట్ వాసులు దేశం నుండి పారిపోయి ప్రపంచంలో అనేకచోట్ల ప్రవాసంలో బతుకుతున్నారు. అధిక సంఖ్యలో భారతదేశంలోనే శరణార్థులుగా గడుపుతున్నారు. ధర్మశాలలో టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా టిబెట్ ప్రభుత్వాన్ని స్థాపించి దలైలామా నడిపిస్తున్నారు. తనతోబాటు టిబెట్ నుండి బయటకు వచ్చిన వారి బాగోగులను, చదువు సంధ్యలను ఆయనే చూసుకుంటున్నారు. ఇప్పుడు దలైలామా తొమ్మిది పదుల వయసుకు చేరుకున్నారు. తన తరువాత ఎలా అన్నది ఆయనకే కాదు, ఆయన మీద ఆధారపడి ప్రవాసం గడుపుతున్న టిబెట్ వాసులకు, వారికి ఆశ్రయమిచ్చిన భారతదేశానికీ ప్రశ్నార్థకమే! మరోపక్క చైనా ఇదే పరిణామం కోసం ఎదురుచూస్తున్నది. అటు చైనా ఇటు భారతదేశం, ఈ రెండు బలీయమైన దేశాల మధ్య టిబెట్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

టిబెట్ వాసులంటే టిబెట్‌లో ఉన్నవారే గాక, టిబెట్‌లోనే పుట్టి ప్రవాసంలో జీవితాలను గడుపుతున్నవారు, ప్రవాసంలో పుట్టి ప్రవాసంలోనే పెరుగుతున్నవారు కూడా. వారి హృదయాలు తెలియని మాతృభూమి కోసం తహతహలాడుతుండగానే, వారు తెలియని దేశాలలో జీవితాన్ని నిర్మించుకునే సవాలును ఎదుర్కొంటున్నారు. మతం ద్వారా పురాణాల ద్వారా మాత్రమే తెలిసిన భూమికి తిరిగి పోవాలని కోరుకుంటున్నారు. కానీ మాతృభూమిలోని పరిస్థితులు వారిని ఆపుతున్నాయి. అహింసను బోధించే బౌద్ధ సిద్ధాంతాలకు కట్టుబడి, ఆధ్యాత్మిక తండ్రిగా భావించే దలైలామా కోరికకు బద్ధులై, వారు క్రూరత్వాన్ని ఆశ్రయించటం లేదు. అందుకు బదులుగా కవిత్వాన్ని ఆశ్రయిస్తున్నారు.

టిబెటన్ల ప్రవాస అనుభవానికి స్పందనగా దలైలామా 'ఎప్పుడూ వదులుకోవద్దు' అంటూ ఇచ్చిన కవితా సందేశం ఇది: "ఏం జరిగినా/ హృదయాభివృద్ధిని ఎప్పుడూ వదులుకోవద్దు/ కరుణతో ఉండండి/ మీ స్నేహితులతో మాత్రమే కాదు/ అందరితో కరుణతో ఉండండి/ మీ హృదయంలో ప్రపంచంలో/ శాంతి కోసం పని చేయండి/ హృదయాభివృద్ధిని ఎప్పుడూ వదులుకోవద్దు/ మీ చుట్టూ ఏం జరుగుతున్నా సరే'.

టిబెటన్ ప్రవాసులకు కవిత్వం ఒక రకమైన సృజనాత్మక ప్రతిఘటన. రాజకీయ అణచివేతను ఎదుర్కొంటూ, తమ గుర్తింపును కాపాడుకోవడానికి కవిత్వం వారికి ఒక సాధనం. ప్రవాస టిబెటన్ల నుంచి మూడు తరాలుగా మాతృదేశ విముక్తి కోసం అనేక విధాల కవిత్వం వస్తూనే ఉంది. వారిలో ప్రముఖంగా రాస్తున్న వారు వందమంది కంటే ఎక్కువగానే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ కవిత్వంతో ప్రభావితమవుతున్నారు, దానిలో వ్యక్తీకరించబడిన వేదనలో పాలుపంచుకుంటున్నారు. టిబెట్ సమకాలీన కవిత్వంలో టెన్జిన్ సుండు, భుచుంగ్ డుమ్రా సోనమ్ లాంటి కవులు, తమ కవితలలో బౌద్ధ తాత్త్వికతను జోడించి, ప్రవాసం, ఆశ, నిరసన వంటి భావాలను వ్యక్తీకరిస్తున్నారు. ఈ కవిత్వం కేవలం మతపరమైన ఉపదేశాలను మాత్రమే ప్రతిబింబించడం లేదు, జీవన పోరాటాన్ని ఎదుర్కోవడంలో ఒక మానసిక సాధనంగా కవిత్వం ఉపయోగపడుతున్నది. తమ వ్యాసాలు, కథలు, కవితలు, వెలుగు చూడడానికి ఒక ప్రచురణ సంస్థని వెబ్‌సైట్లని, వారికి వారే నెలకొల్పుకున్నారు.

"తెల్లని గులకరాళ్ళను ఏరుకో/ విచిత్ర వింత ఆకుల్నీ/ వంపుల్ని చుట్టూ కొండల్ని గుర్తుంచుకో/ నీకు అవసరం కావొచ్చు/ మళ్ళీ ఇంటికి రావడానికి," అని బహిష్కరించబడిన ప్రముఖ కవి రచయిత, టెన్జిన్ సుండూ ఆశపడుతూనే ఉంటాడు. "నేను టిబెటన్‌ని/ కానీ టిబెట్‌కు చెందినవాడిని కాదు/ ఎప్పుడూ అక్కడకు వెళ్లలేదు/ అయినా నేను కలలు కంటూనే ఉంటాను/ అక్కడే చనిపోదామని" అంటాడు.

"నా వెదురు వేణువు ధ్వని/ గాఢంగా ఉన్నపుడు/ ఆహ్వానం లేకుండా/ పక్షులు నా చుట్టూ తిరిగాయి/ ఇప్పుడు ఈ విరిగిన వేణువు నిస్సార ధ్వని/ సముద్రకాకుల దృష్టినైనా ఆకర్షించడం లేదు" అని వాపోతాడు దివంగత కవి న్గోడుప్ పాల్జోర్. టిబెట్, హిందీ, సంస్కృతం, పాలీ, థాయ్, ఇంగ్లీష్ భాషలలో నిష్ణాతుడైన న్గోడుప్ పాల్జోర్ హవాయి విశ్వవిద్యాలయంలో పనిచేసేవాడు.

# హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

మొదటి పేజీ తరువాయి

పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో మున్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ఎ÷-లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఎ÷-లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు.వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'బంకిం దా కాదు.. బంకిం బాబు':

మొదటి పేజీ తరువాయి

తన పొరబాటును సరిచేసినందుకు సౌగత్‌రాయ్‌కు ధన్యవాదాలు చెబుతూ.. "నేను మిమ్మల్ని దాదా అని సంబోధించవచ్చా..? లేదా దానిపై కూడా ఏమైనా అభ్యంతరాలున్నాయా..?" అని సరదాగా ప్రశ్నించారు.

భారతీయుల శక్తిని తెలియజేసిన గేయం.. వందేమాతరం: మోదీ

సోమవారం నాటి చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొనలేదు. దీంతో ఎంపీ గౌరవ్ గొగొయ్ ప్రతిపక్షాల తరపున చర్చను ప్రారంభించారు. అయితే రాహుల్ గైర్హాజరు కావడాన్ని భాజపా నేత సీఆర్ కేశవన్ తప్పుపట్టారు.

## ఒక్కరోజులో 7 లక్షల కోట్లు ఆవిరి.. భారీ నష్టాలకు కారణమేంటి?

మొదటి పేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, రూపాయి బలహీనత కారణంగా ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలూ భారీగా (దాదాపు 2 శాతం) పతనమయ్యాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల ప్రకటన నేపథ్యంలో మదుపర్లలో అప్రమత్తత కనిపించింది. దీంతో ఓ దశలో సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 26వేల మార్కు దిగువకు చేరింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్లపైనే ఆవిరై రూ.463 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 85,624.84 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,712.37) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,875.59 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 609.68 పాయింట్ల నష్టంతో 85,102.69 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.90 పాయింట్ల నష్టంతో 25,960.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.09గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ మినహా మిగిలిన షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బీఈఎల్, ఎటెర్నెల్, ట్రెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4208 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవీ..**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ 10న వడ్డీ రేట్లపై తన నిర్ణయాన్ని ప్రకటించనుంది. ఈసారి 25 బేసిస్ పాయింట్ల మేర కోత ఉండొచ్చని అనలిస్టులు అంచనా వేస్తున్నారు. అందుకు విరుద్ధంగా నిర్ణయం వెలువడితే స్టాక్ మార్కెట్‌పై ఒత్తిడి పడుతుందన్న కారణంతో రిటైల్ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగినట్లు తెలుస్తోంది. భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఒక్క డిసెంబర్ 5నే రూ.439 కోట్లను ఉపసంహరించుకోగా.. డిసెంబర్‌లో ఇప్పటి వరకు రూ.6,584 కోట్ల విలువైన స్టాక్స్‌ను విక్రయించారు.

రూపాయి విలువ పతనం కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపింది. పెరుగుతున్న క్రూడాయిల్ ధరలు, విదేశీ నిధులు తరలిపోవడం వంటి కారణాలతో డాలరుతో పోలిస్తే రూ.90 పైనే ట్రేడవుతోంది. సుదీర్ఘకాలంపాటు ఇదే పతనం కొనసాగితే మన ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై ఇప్పటి వరకు ఎలాంటి పురోగతీ లేకపోవడమూ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

మరోవైపు జపాన్ ప్రభుత్వ బాండ్లపై రాబడి సరికొత్త గరిష్ఠాలకు చేరింది. దీంతో యెన్ క్యారీట్రేడ్ తిరోగమన బాట పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జపాన్‌లో బాండ్లపై రాబడి పెరుగుదల వల్ల భారత్ వంటి వర్ధమాన దేశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అనలిస్టులు పేర్కొంటున్నారు.

## ఏజీఐడీసీ, విన్ గ్రూప్ సంస్థలతో కీలక ఒప్పందాలు: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటుచేయనుంది. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు. విన్‌గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివాటిపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. స్వయంగా ఆయన కారు నడిపారు.

## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్టు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. విమానాల రాకపోకలను సాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది. తమ విమానాలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాలు అడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు.

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికులు నానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానాల రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాలను ఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాలు ఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకలు సాగించే 18 విమానాలు రద్దయ్యాయి. కాగా, ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం కూడా ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో ఇప్పటివరకు మొత్తం 134 విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

## ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు: రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు

మొదటి పేజీ తరువాయి

"ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసింది. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు. ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం" అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. ఈ రోజు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందన వచ్చింది.

ప్రయాణికులకు ఊరట.. ఎకానమీ క్లాస్ టికెట్ల ధరలపై పరిమితి: ఎయిర్ ఇండియా

ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

## గ్లోబల్ కంపెనీలకు డెస్టినేషన్ హబ్‌గా భారత్:

మొదటి పేజీ తరువాయి

ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. "సెల్‌ఫోన్ల ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం రెండో స్థానంలో ఉంది. గత దశాబ్దకాలంగా భారత్‌లో ఎన్‌హెచ్‌ల నిర్మాణం 70శాతం పెరిగింది. పదేళ్ల క్రితం 240కి.మీ ఉన్న మెట్రో రైల్ నెట్‌వర్క్ ఇప్పుడు 1013 కి.మీకి పెరిగింది" అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు రెండేళ్లు పూర్తయిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఉత్పత్తి, నిర్మాణ రంగాల్లో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. "అనేక విభాగాల్లో తెలంగాణ దూసుకెళ్తోంది. మౌలిక వసతుల కల్పనలో మనమే ముందున్నాం. వచ్చే పదేళ్లపాటు త్వరగా అభివృద్ధి చెందాలనే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలోనే తొలిసారిగా ఏఐ విలేజ్ నిర్మిస్తున్నాం. స్పష్టమైన లక్ష్యంతో.. ధైర్యంగా, వేగంగా అడుగులు వేస్తున్నాం. క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. మాకు విజన్ ఉంది. తగిన ప్రణాళిక ఉంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

## నిర్ణీత లక్ష్యాలతో తెలంగాణ ముందుకెళ్తోంది: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

మొదటి పేజీ తరువాయి

సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినీనటుడు నాగార్జున తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ.. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు. " బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చాం. వికసిత్ భారత్ దిశగా వేగంగా తెలంగాణ అడుగులు వేస్తోంది. మాది.. స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం. ఆవిష్కరణల్లో అన్ని రాష్ట్రాలకంటే ముందున్నాం, విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం" అని గవర్నర్ పేర్కొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ: కైలాస్ సత్యార్థి

## పూడికతీత పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రామవరం):**
అనపర్తి మండలం రామవరం లో నక్కల కాలువ లో జరుగుతున్న పూడికతీత పనులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. సోమవారం ఎమ్మెల్యే నల్లమిల్లి పూడికతీత పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, ద్వారంపూడి చిన రామ్మూర్తి రెడ్డి తదితరులు ఉన్నారు.

## మంచినీటి బోర్ ప్రారంభించిన నల్లమిల్లి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి అనపర్తి/చంద్రేడు):**
సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.సోమవారం చంద్రేడు లో రూ.7 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మంచి నీటి బోర్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట జనతా నగర్లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

- ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట్ జనతా నగర్లో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 18 కలశాల మహా పడిపూజ మహోత్సవం గురుస్వాములైన శివశంకర్, రామాంజనేయులు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో వైభవంగా పడిపూజ నిర్వహించారు. ప్రధాన పూజారి సభాపతి పవన్ కుమార్ శర్మ కరకములములతో, రాజ్ కుమార్ గురుస్వామి భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు వేడుకకు మరింత ఆధ్యాత్మిక రంగు పులిమాయి.
ఈ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి, శివశంకర్ స్వామి ఆహ్వానం మేరకు పాల్గొని అయ్యప్ప స్వామివారి దివ్యదర్శనం గావించారు. అనంతరం అయ్యప్ప స్వామి పల్లకి సేవలో పాల్గొని భక్తి భావంతో సేవలు అందించారు.శివశంకర్ స్వామి 18వ పడి సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ని శాలువాతో సన్మానించగా వారి ఆహ్వానాన్ని మన్నించి వేడుకల్లో పాల్గొన్నందుకు శివశంకర్%-%రామాంజనేయులు మిత్రబృందం రాజేశ్వరరావు గురుస్వామికి ఘనంగా సన్మానం చేశారు.

## గజగజ వణుకుతున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా



**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 8 ::**
అదిలాబాద్ జిల్లా చలికి వణికి పోతుంది రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోవడం కేవలం సింగిల్ డిజిట్ కే పరిమితం అవడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఉత్తరాది నుండి వేస్తున్న చలిగాలులతో అడవుల జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ వణికిపోతున్నది నిన్న మొన్నటి వరకు సాధన ఉష్ణోగ్రతలే నమోదు కాగా సోమవారం ఉదయం ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి ఆదిలాబాద్ ఆసిఫాబాద్ ఉట్నూర్ బోత్ మంచిర్యాల్ ఏజెన్సీ ప్రాంతాల్లో దట్టమైన పొగ మంచు కమ్ముకున్నాయి దీంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. గిన్నె దరి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరు డిగ్రీల ఉష్ణోగ్రతలు పరిమితం అయ్యాయి దీంతో ఏజెన్సీని మంచు దుప్పటి కమేసింది రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జనాలు ఒక్కిరిబిక్కిరి అవుతున్నారు ప్రజలు ఏజెన్సీలో ఎక్కడ చూసినా చలిమంటల దగ్గర ఉంటున్నారు రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో కొమురం భీం జిల్లా గిన్నదరిలో అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు అయింది

# అధికారులు అప్రమత్తంగ విధులు నిర్వహించండి

- బి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్




**తెలుగు వెలుగు: టవికారాబాద్ డిసెంబర్-8ఊ**
వికారాబాద్ జిల్లా లో మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలో అధికారులు నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను నిర్వహించెందుకు అప్రమతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. సోమవారము వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి 8 మండలాల ఏం పి డి ఓ లు, తహసిల్దార్ల తో జూమ్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సిబంది సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ ఉదయం 8.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యుషన్ సెంటర్ల కు చేరుకుని, మధ్యాహ్న భోజనం అనంతరం పోలింగ్ మెటీరియల్ ను తీసుకోని పోలింగ్ కేంద్రాలకు వెళ్ళాలని అన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులలో అనవసర పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల విదులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వార ఓటు వేయుటకు రేపటి వరకు ఆయా మండల ఎం పి డి ఓ కార్యాలయాలలో పోస్టల్ బ్యాలట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండలం వారిగా బ్యాలట్ పేపరు ఎలా చెక్ చేస్తారు, ఏర్పాట్లు ఎలా చేస్తున్నారు, మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్ పి స్నేహ మెహర మాట్లాడుతూ మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి ఎనిమిది మండలాల లో ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పోలీస్ సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వబడ వని , కోడంగల్, తాండూర్ నందు పోలీస్ ఫోర్సు ఉంటారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అడిషనల్ ఎస్ పి రాము నాయక్, డి ఆర్ ఓ మాంగీ లాల్ , డి పి ఓ జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఏం సాధించారని సంబరాలు...?

- డాక్టర్ నలమాస శ్రీకాంత్




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల సంబరాలు జరుపుతుండటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ విమర్శించారు. రెండేళ్ల పాలనలో అన్ని వైఫల్యాలే ఉంటే సంబరాలు ఎలా జరుపుతున్నారని ప్రశ్నించారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గ్లోబల్ సమ్మిట్ పేరుతో 2047 వరకు దేశానికి తెలంగాణను గ్రోత్ ఇంజన్ గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతుండటం చూస్తుంటే నవ్వొస్తోందన్నారు. అసలు రెండేళ్లలో ఒక్క పని చేయని రేవంత్ సర్కార్ ఏ విధంగా దేశానికి గ్రోత్ ఇంజన్ గా తెలంగాణను మారుస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫ్యూచర్ సిటీ రాష్ట్రానికి వేగుచుక్క అని సీఎం బీరాలు పోతున్నారని విమర్శించారు. అసలు ఫ్యూచరే లేని అంశాన్ని పట్టుకొని ఫ్యూచర్ సిటీ అని చెప్పటం సిగ్గుచేటని మండిపడ్డారు.
రైతులకు ఎరువులు లేవు, లేదు, హాస్పిటల్స్ లో సూది లేదు, మందు లేదు. రెండేళ్లలో మీ పాలనలో ప్రజల కొనుగోలు శక్తి పూర్తిగా క్షీణించిందని శ్రీకాంత్ గౌడ్ మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారు. ఇప్పుడు ఉద్యోగాలు లేక వారంతా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. గురుకులాల్లో కనీసం మంచి ఆహారం పెట్టలేని ఈ ప్రభుత్వం ఏ విధంగా గ్రోత్ ఇంజన్ గా తయారు చేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వటం లేదు. గ్యాస్ సబ్సిడీ లేదు, రేషన్ కార్డు లు కూడా ఇవ్వటం లేదు. అలాంటిది గ్రోత్ ఇంజన్ గా ఎలా మారుతుందో చెప్పాలన్నారు.
దావోస్ లో జరిగిన చీకటి ఒప్పందాల్లో ఎంత పెట్టుబడులు వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్ ఇవ్వటం చేతకాదు, ఆడపిల్లలకు కనీసం హాస్టల్ వసతులు ఇవ్వటం చేతకాని దుర్మార్గమైన సర్కార్ కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. కనీసం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా గ్రోత్ ఇంజన్ గా ఎలా మారుస్తారో చెప్పాలని కోరారు.
ఇక కాంగ్రెస్ సర్కార్ బీసీ బిడ్డలను మోసం చేస్తుందని శ్రీకాంత్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆమోదం లేని తెలంగాణ తల్లి విగ్రహాలను ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించేది లేదన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని లేకుండా చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎగ్జామ్స్ ను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు చేస్తామంటే ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని రైజింగ్ తెలంగాణ సమ్మిట్ నిర్వహిస్తుందన్నారు. రైజింగ్ సర్కార్ కాదు. లూజింగ్ సర్కార్ అని విమర్శించారు.

# నిరుపేద ఎస్సీలను లక్ష్యంగా చేసుకొని ఇల్లు కూల్చివేత: మాజీ ఎమ్మెల్యే"సత్తి"

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/పెదపూడి):**
చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తరువాత బడుగు,బలహీన వర్గాలకు సంబంధించిన చేయూత, ఫీజు రీయంబర్స్మెంట్, రైతులకు ఉచిత పంటల భీమా వంటి సంక్షేమ పథకాలు నిలిపివేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.రాజుపాలెం లంకలో గల సత్య కల్యాణ మండపంలో సుందరపల్లి రామారావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా వైసిపి రాజమహేంద్రవరం సిటీ, గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు అద్దంకి ముక్తేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అభినందన సభకు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలపై దాడులు పెరిగాయని దోమాడ రోడ్డు, కుతుకులూరులో నిరుపేదలైన ఎస్సీలను లక్ష్యంగా చేసుకుని





ఇల్లు కూల్చి వేయడం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పై ఆగ్రహం వ్యక్తంచేశారు. కష్టపడి పనిచేసే



పార్టీలోని ప్రతి నేత, కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని,అంతేకాకుండా అధికార పార్టీ దౌర్జన్యాలకు పార్టీ శ్రేణులు ఎవరు భయపడవలసిన అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని కార్యకర్తలు సమరోత్సాహంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే సత్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనపర్తి,పెదపూడి, బిక్కవోలు మండల పార్టీ కన్వీనర్లు సత్తి రామకృష్ణారెడ్డి,రమణ,పోతుల ప్రసాద్ రెడ్డి ఇంకా పలువురు నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ స్థాయిలో తెలంగాణ రాష్టాన్ని హైదరాబాద్ నగరాన్ని నిలిపిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుంది...

- టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచిందనీ టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.తెలంగాణ రైసింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ ప్రారంభించారు. ఈ సమ్మిట్కు మొత్తం 44 దేశాల నుండి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవడంతో తెలంగాణ గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతోంది. ఈ సందర్భంగా వ్యాపారవేత్త డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ మహత్తర అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో



నిర్వహించబడటం ప్రశంసనీయం. ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ ప్రగతికి ఓ శక్తివంతమైన వేదికగా నిలుస్తుంది " అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్లో జరుగుతున్న ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు మరియు వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది అన్నారు. రాష్ట్రం ప్రకటించిన " తెలంగాణ రైజింగ్ విజన్ 2047 "




లక్ష్యాలను సాకారం చేయడానికి ఈ కార్యక్రమం కీలకమైన పాత్ర పోషించనుందని, ఈ సమ్మిట్ కు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు సినీ ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తెలంగాణ నేరేడ్కో అధ్యక్షులు మేక విజయ్ సాయి, శ్రీధర్ రెడ్డి, చలపతి రావు, డా.సత్యం శ్రీరంగం, సునీల్ చంద్రారెడ్డి, కృష్ణ రెడ్డి, మోడీ బిల్డర్ అశోక్, తెలంగాణ నేరేడ్కో ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐటీ ఇండస్ట్రీ మినిష్టర్ గా విఫలమైన ఎమ్మెల్యే శ్రీధర్...

- రెండేళ్లు వృధా చేసి రెండు రూపాయల పని చేయలే
- రెండేళ్లలో ఇరువై ఉద్యోగాలు కల్పించడం అవమానమే
- దేశాన్ని 50ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం పాలిస్తే...
- 40ఏండ్లుగా మంథనిని దుద్దిళ్ల కుటుంబం ఏలుతాంది
- ఓట్లస్తే నోట్లకట్టలతో గెలువచ్చనే అహంకారం వాళ్లది
- నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాడుతా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్:**
రెండేళ్లలో కనీసం రెండువందల మందికి ఉద్యోగాలు ఇప్పించని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఐటీ, ఇండస్ట్రీ మినిష్టర్‌గా విఫలం అయ్యాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. సోమవారం మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన సెంటిలియోన్, టీ వర్క్ కంపెనీల ఆఫీస్‌లను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే దుద్దళ్ల శ్రీధర్ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి రెండేళ్లు పూర్తి చేసుకున్నరని అన్నారు. రెండేళ్ల కాలంలో మంథనికి కేవలం రెండు సంస్థలు తీసుకువచ్చి గొప్పలు చెప్పుకున్నారని, రెండు సంస్థల్లో కేవలం 22మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీసీ ఎస్సీ, మైనార్టీ కులంలో పుట్టకపోయినా బ్రాహ్మణుడిగా పుట్టినా మీ కోసమే పనిచేస్తున్నానని చెప్పున్న మంథని ఎమ్మెల్యే ఆనాడు ఈ కులంలో పుట్టాలని అనుకున్నానా పుట్టడమే నా తప్పా అని అన్నారని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ వర్గాల్లో పుట్టకపోయినా మీ కుటుంబానికి మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా అధికారం ఇస్తున్నారని, రాజ్యాంగం గురించి అర్థం కాకనే మోసపోతున్నారని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నాడని, రాజ్యాంగంలో ఉన్న అంశాలు మీకులంలో పుట్టకపోయిన వాళ్లకు మా వర్గాలకు ఏం ఉన్నదో తెలియదని, కానీ రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ, దుద్దిళ్ల కుటుంబానికి రాజ్యాంగంలో ఏం ఉందో తెలుసుకదా అన్నారు. దేశంలో పదేండ్లు రిజర్వేషన్‌లు ఉండాలని, ఎక్కువైతే మరో పదేండ్లు ఉండాలని, అందరూ సమానంగా బతుకాలని, సమానంగా ఎదుగాలని రాసిపెట్టిన అంశం మీకు తెలుసో తెలియదో సమాధానంచెప్పాలన్నారు. 78ఏండ్ల స్వతంత్ర్యంలో 50ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని ఏలితే 40ఏండ్లుగా మంథని నియోజకవర్గాన్ని దుద్దిళ్ల కుటుంబం ఏలుతాందని అన్నారు. నేను లేనప్పుడు మా తమ్ముడు స్థానికంగా ఉండి కేసుల పెట్టంచడు కానీ నౌకర్లు ఇప్పస్తడు, అన్నం పెడుతాడని ఎమ్మెల్యే శ్రీధర్ చెప్పాడని గుర్తు చేశారు. అయితే మీ తమ్ముడి పేరు మీద ఆన్‌లైన్‌లో చూస్తే ఆరు కంపెనీలు కన్పిస్తున్నాడని, మరి అందులో నుంచి ఒక్క కంపెనీని కూడా ఇక్కడకు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యే మంథనికి తీసుకువచ్చిన సెంటిలియోన్ కంపెనీ ద్వారా 17మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వారికి రూ. 12నుంచి15వేల జీతాలు ఇస్తున్నట్లు మాకు సమాచారం ఉందన్నారు. పదే పదే ఈ కులంలో పుట్టాలని అనుకోలేదని అంటుంటే మోసపోయిన ప్రజలు మీ కుటుంబానికి 40ఏండ్లుగా అధికారం ఇస్తే అమెరికా చైనా ఎక్కడెక్కడో దేశాలకు పోయి వందల కోట్లు తెస్తున్నా అనిచెప్పున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అందులో ఒక్క రూపాయైనా మంథనికి తీసుకువచ్చాడా అని ప్రశ్నించారు. టీవర్క్స్ కంపెనీ అనేది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొప్పగా ఆలోచన చేసి మాజీ సీఎం, మాజీ మంత్రి ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వరంగ సంస్థలో మంథని ఎమ్మెల్యే అయ్య పోటో ఎందుకు పెట్టినట్లోనని అన్నారు. మీ సొమ్ము ఈప్రాంత ప్రజలకు చెంచడు నీళ్లు పోయకుండా ప్రభుత్వ రంగ సంస్థలకు మీ తండ్రి పేరు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇస్తే మీ కుటుంబం మాత్రమే అమెరికా వెళ్లాలే కానీ ఇక్కడి వాళ్లు ఎవరూ వెళ్లకూడదన్నదే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన అని అన్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ది బూర్జువా మెంటాల్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. మీ సొంత ఊరు ధన్వాడలోఒక బేంచీ వేయకుండా ఐదురూపాయల సాయం చేయకుండా ఒక్కరికి ఉద్యోగం ఇప్పించలేదన్నారు. తాను మంథని ఎమ్మెల్యేలా హైదరాబాద్‌లో పుట్టలేదని, ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా మేలు చేయాలన్నదే తన తపన అని, ఈ క్రమంలో మీ మెడలు వచ్చి ప్రజలకు పని చేయించడానికే మా పోరాటం అన్నారు. ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి అధికారంలోకి రావచ్చనే అహంకారం మంథని ఎమ్మెల్యేదని, కానీ నీరో చక్రవర్తిలాంటి వాళ్లే మట్టిలో కలిసి పోయారని, ప్రజలు చైతన్యం అవుతున్నారని ఆయన అన్నారు. తమపై ఎన్ని కుట్రలు చేసినా, తమ నాయకులను కొనుగోలు చేసినా, తమను జైలుపాలు చేసినా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు, కంఠంలో చివరి శ్వాస ఉన్నంత వరకు దుద్దిళ్ల కుటుంబం వేల కోట్ల సంపాదనపై ఉన్న దృష్టి మీద సమాజాన్ని మెల్కొపేలా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఇందిరానగర్ లో నిరుపేదలకు అండగా ఉంటా... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బాలానగర్ డివిజన్ ఇందిరా నగర్ లో నూతన పైప్ లైన్ పనులు వాటర్ వర్క్స్ అధికారులు నిర్మాణం చేస్తున్న సందర్భంగా ఐడిపిఎల్ అధికారులు పనులకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో వెంటనే కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ ప్రాంతానికి వెళ్ళి ఎట్టిపరిస్థితుల్లో పనులు ఆపడానికి లేదని ఇదంతా కూడా ఐడిపిఎల్ కు సంబంధించిన భూమి కాదని ఇప్పటికే ఇక్కడ డ్రైనేజ్ కరెంట్ లైన్లు రోడ్లు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఎంతో మంది నిరుపేదలు దాదాపు 70 ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న ఈ ప్రాంతంలో పనులు ఎలా అడ్డుకుంటారని దాదాపు 4 గంటలు అక్కడే బైఠాయించి పనులు ఆపేదిలేదని ఒకవేళ పనులు ఆపితే ఇక్కడే కూర్చుంటానని తేల్చి చెప్పడంతో పోలీస్ అధికారులు సర్దిచెప్పడంతో సంయమనం పాటించారు. అంతే కాకుండా అధికారులకు కాలనీ అంతా పనులు ఏ విధంగా చేశామో వివరించారు. అనంతరం వాటర్ వర్క్స్ అధికారులు పనులు కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దాదాపు 70 ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న నిరుపేదలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని పెండింగ్ లో ఉన్న పనులు కూడా పూర్తి చేయాలని సంకల్పించుకున్నాం అని ఇలా ఐడిపిఎల్ అధికారులు పనులు అడ్డుకుంటే నిరుపేదలను కాపాడుకోవడానికి దేనికైన సిద్ధం అని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మహా పడిపూజ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



శివశంకర్, నరసింహ ఆధ్వర్యంలో మూసాపేట్ లో సోమవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తూము వేణు ,అశోక్, శంకర్ కొండల్ రెడ్డి ,శీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి-అభివృద్ధికి పట్టం కట్టండి..ప్రణవ్..

- 2 ఏళ్ళలో ప్రతీ గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి.
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి మరిన్ని నిధులు.
- బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు హుజురాబాద్ అభివృద్ధికి విరోధకులు.
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మద్దతుగా ప్రచారం నిర్వహించిన ప్రణవ్..







ఈనెల 11,17వ తారీఖున జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పనిచేసే అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లి,మర్రిపల్లిగూడెం,వంగపల్లి,ఉప్పలపల్లి,అంబాల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రణవ్ కు ఘన స్వాగతం పలికారు. అభ్యర్థుల కోసం గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇంకా 3 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందనీ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా,తమ దృష్టికి వచ్చిన సమస్యలు నేరుగా పరిష్కరించే అవకాశం ఉందని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి,ఇంటికి చేరవేసే బాధ్యత తాను తీసుకుంటామని అన్నారు.

**- బీజేపీ,బీఆర్ఎస్ హుజురాబాద్ అభివృద్ధి నిరోధక పార్టీలు..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కమలాపూర్ డిసెంబర్ 8**
హుజురాబాద్ అభివృద్ధి పట్ల కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే చిత్తశుద్ధి ఉందని,సెంటిమెంట్ డైలాగులు,చస్తా అని బ్లాక్మెయిల్ చేయడం,సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం తప్ప హుజురాబాద్ కు చేసింది ఏం లేదని,రెండేళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ,ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా గెలిచినా,ఓడినా మీకు సేవ చేస్తానని హామీ ఇచ్చినట్టుగా అవకాశం ఉన్న ప్రతి చోట తన వంతు సహాయం అందజేస్తున్నానని అన్నారు.

**- 2 ఏళ్లుగా మీ స్థానం ఎక్కడ?**

2 సంవత్సరాల్లో హుజురాబాద్ ప్రజల గురించి పట్టించుకున్న నాధుడు లేడని,ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం హుజురాబాద్ వైపు వస్తున్నారని,ఎమ్మెల్యే ఎన్నికైన నాటి నుండి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ గడ్డకు రూపాయి నిధులైన తీసుకొచ్చాడా అని ప్రశ్నించారు?. కౌశిక్ రెడ్డి తన వింత ప్రవర్తన వల్ల హుజురాబాద్ నియోజకవర్గ పరువు తీస్తున్నాడని,గతంలో 2 ఏళ్లుగా ఎమ్మెల్సీ గా,విప్ గా ఉండి హుజురాబాద్ కి ఏం చేయలేకపోయాడని ఇప్పుడు ఎమ్మెల్యే గా రీల్స్ చేసుకుంటూ గడుపోతున్నాడనీ,ఎమ్మెల్యేనే ఏం చేయనప్పుడు ఆ పార్టీ అభ్యర్థులు ఏం చేస్తారని అన్నారు.

**- కాంగ్రెస్ ప్రభుత్వం మీ గడపకు,గడపకు సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తూ వస్తుందనీ,పదేళ్లలో ఇవ్వలేని రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలు ప్రజల్లోకి తీసుకొచ్చామనీ,ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల సమయంలో లబ్ధిదారులు భావోద్వేగానికి లోనవుతుంటే వారి ఆవేదనతో బీఆర్ఎస్ ఆడుకుందని,పదేళ్లలో ఇల్లిస్తాం అని మాయ మాటలు చెప్పి ఓట్లించుకున్నారే తప్ప కనీసం కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంచలేదనీ,ఇది బిఆర్ఎస్ నాయకుల పనితీరనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల నాయకులు,గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 8**
ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ తెలిపారు గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభద్ర కాలనీ బుధవారం అంగడి బజార్ రాజీవ్ నగర్ కాలనీ ఐవీ అండర్ గ్రౌండ్ బెంచ్ మేజర్ తాండూర్ గ్రామపంచాయతీ తో గ్రామపంచాయతీ తో పాటు పలు గ్రామాలలో అధికారులు పోలీసు సిబ్బందితో సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలకు పోలీసులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని నమ్మకం కల్పిస్తూ చట్టం శాంతిభద్రతపై భరోసా కల్పించారు ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి అక్రమాలు డబ్బు పంపిణీ బెదిరింపులు ఓటర్లపై ఒత్తిడి వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రతి ఓటు విలువైనది ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు ప్రతి ఒక్క ఓటరు ఎలాంటి ప్రలోభాలకు బెదిరింపులకు లోను కాకుండా పోలింగ్ స్టేషన్ కు రావడమే పోలీసుల లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య తహసిల్దార్ జోష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ తాండూర్ మాదారం కన్నెపల్లి భీమిని ఎస్సై లు కిరణ్ కుమార్ సౌజన్య భాస్కరరావు విజయ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలతో రాజకీయం మారుతుందా...???

» రిజర్వేషన్ల పర్వంతో వెల్దుర్తి గ్రామ పంచాయతీ రాజకీయ రూపురేఖలే మారనున్నవైనం...!!!
» పార్టీల తరపునుంచి సర్పంచి అభ్యర్థిగా నిలబెట్టిన సర్పంచ్ అభ్యర్థికిసహకారం ఉండేనా...???
» నిరుత్సాహంతోనిర్గర పోతున్న పలు పార్టీ ల తరపునుండి నిలబడినసర్పంచ్ అభ్యర్థులు





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 8**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కుల మతాలు లేకుండా తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలలో పాల్గొనడమే కాకుండా ర్యాలీలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని అటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకులు స్వార్థపర రాజకీయంతో తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు దోచుకున్నటువంటి వైనం తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరి గెలిపించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలను కూడా గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర గ్రామాలలో సర్పంచ్ లు లేకుండా పరిపాలన సాగిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాల గడిచిన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలను నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల కోసం రిజర్వేషన్లు తారుమాడు కావడంతో అసలు సిసలైన ప్రజా నాయకులకు సరి అయిన రిజర్వేషన్లు రాకపోవడంతో వారి పార్టీకి సంబంధించిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం సహకరిస్తాలేరని ఆరోపణలు సర్పంచ్ అభ్యర్థిగా వారిలో ఉన్న వారు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు గతంలో సర్పంచ్ అభ్యర్థి అంటే ఎంతో గౌరవం ఉండేదని రచిత పరిపాలన ఎలా ఉంది అంటే కుక్కలు చింపిన విస్తరాకుగా మారిందని పలువురు సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన వారు అంటున్నారు మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో జెడ్పిటిసి ఎంపీపీ సర్పంచ్ అభ్యర్థులు ఎస్సీ రిజర్వేషన్ కావడంతో వెల్దుర్తి ప్రజా నాయకులు నిలబడిన అభ్యర్థులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదని పలు పార్టీల నుండి నిలబడిన సర్పంచ్ అభ్యర్థులు తెలియజేస్తున్నారు రానున్న రోజుల్లో రాజకీయం ఎలా మారుతుందో అని ఆలోచనల లో ప్రజానీకం ఆలోచనలో పడ్డారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 08:**
రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 10 మందిని, గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా తొమ్మిది మందికి రూ.18 వేల జరిమానా విధించారు. ఒక వ్యక్తికి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.



# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవాలి

» ఘనపూర్ జీడికల్ దేవుని చెరువు నింపి రామచంద్ర స్వామి పాదాలు కడగడం అదృష్టంగా భావిస్తున్నా..
» అభివృద్ధి, సంక్షేమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట
» మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది
» గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి
» ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి ఆగిపోతుంది
» అలోచించి ఓటు వేసి పని చేసే వారిని సర్పంచ్ గా ఎన్నుకోండి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 8**
గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం లింగాల ఘనపూర్ మండలంలోని మాణిక్యపురం, కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడివెల్లి, నవాబ్ పేట, కుందారం, నెల్లుట్ల, లింగాల ఘనపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని,ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి కాంట్రాక్టర్లు, అధికారుల వెంటపడి కాలువలు మారమ్మత్తు చేయించి లింగాల ఘనపూరం జీడికల్ దేవుని చెరువు నింపి రామచంద్ర స్వామి పాదాలు కడగడం అదృష్టంగా భావిస్తున్నాని, గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేడని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్ల నిర్మాణం కావాలన్నా, గ్రామానికి గోదావరి జలాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**గ్రామ అభివృద్ధికి పాటుపడే వారినే సర్పంచ్ గా ఎన్నుకోవాలి.....**
మాణిక్యపురం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయ్ భాస్కర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. విజయ్ భాస్కర్ ను సర్పంచ్ గా గెలిపిస్తే మాణిక్యపురం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రెండో విడతలో 30ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. గ్రామం ఎవరి ద్వారా అభివృద్ధి చెందుతుందో అలోచించి ఓటు వేయాలని కోరారు.

**కష్టకాలంలో అండగా వారినే గెలిపించాలి..**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి గ్రామ ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళ్లెం గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులు చేసే బాధ్యత నాదని దానికి గ్రామ ప్రజలు చేయాల్సింది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏలే నిర్మల నరసింహ మూర్తి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కళ్లెం గ్రామ రైతులకు యాసంగిలో కూడా సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 45లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేసుకున్నామని, సర్పంచ్ గా నిర్మలను గెలిపిస్తే 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. కష్ట సుఖలలో అండగా ఉండే వారిని గెలిపించాలని కోరారు.

**ప్రభుత్వ సహకారంతోనే గ్రామాల అభివృద్ధి..**
గతంలో అధికారాన్ని అడ్డు పెట్టుకొని అవినీతి, దౌర్జన్యాలకు పాల్పడ్డారని అలాంటివారిని మళ్ళీ నమ్మి ఓటు వేస్తే ఊరు ఆగం అవుతుందని తెలిపారు. కావున గ్రామం అభివృద్ధి చెందాలన్న, సర్పంచ్ అందరికీ అందుబాటులో ఉండాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సంపత్ గెలిపించాలని కోరారు. సిరిపురం గ్రామంలో 40లక్షలతో సిసి రోడ్లు, కమ్యూనిటీ హల్లు నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. సిరిపురం గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిటకోరు సంపత్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**5 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తా..**
జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి వారి ఆలయాన్ని 5కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కాలువల వెంట తిరిగి కాంట్రాక్టర్ల వెంటపడి కాలువలు మారమ్మత్తు చేయించి జీడికల్ దేవుని చెరువు నింపి గోదావరి జలాలతో రాముల వారి పాదాలు కడగడం నా అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. జీడికల్ గ్రామంలో కోటి 50లక్షలు, ఆలయంలో కోటి 20లక్షలు, మొత్తం దాదాపు 3కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో 40ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అన్నారు. జీడికల్ గ్రామాన్ని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండబోయిన రజిత రాములు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**గుమ్మడివెల్లిని అభివృద్ధి చేసే బాధ్యత నాది.....**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుమలత ను సర్పంచ్ గా గెలిపిస్తే గుమ్మడివెల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా, సామజికంగా అభివృద్ధి చేసేందుకు ప్రతీ క్షణం తపన పడుతున్నారని తెలిపారు. ప్రజల కోసం కష్టపడే వ్యక్తిని ఎన్నుకుంటే ఊరు బాగుపడుతుందని తొందరపడి వేరే వాళ్లకు ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, మండల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థిని పై జరిగిన అవమానకర ఘటనపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

» బేటీ బచావోబేటీ పడావో అంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బాలికల భద్రత విషయంలో ఏం చేస్తుంది ?
» దళిత మహిళా స్కాలర్‌పై జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి
» మహిళా విద్యార్థుల భద్రతకు బలమైన వ్యవస్థలు ఏర్పాటు చేయాలి
» విశ్వవిద్యాలయల్లో డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరుగుతుంది
» ఈ ప్రమాదకర ధోరణిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి
» వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 8**
బేటీ బచావోబేటీ పడావో అంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బాలికల భద్రత విషయంలో ఏం చేస్తుందంటూ వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోకసభలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల ఒడిశాకు చెందిన ఒక దళిత మహిళా, తిరుపతిలోని సంస్కృత విశ్వ విద్యాలయంలో బీఈడీ చదువుతున్న విద్యార్థినిని అవమానకరంగా వేధింపులకు గురి చేయడంతో ఆమె చదువు మధ్యలోనే నిలిపి వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎంపీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని ప్రశ్నోత్తరాల సమయంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లేవనెత్తారు. దేశంలోని విద్యాసంస్థల్లో బాలికలు, మహిళా విద్యార్థులపై ఇలాంటి ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బేటీ పడావో అన్న నినాదం పాఠశాల గోడలకే పరిమితమా? విద్యాలయాల్లో సమస్యలు ఎదుర్కొంటున్న యువతులకు రక్షణ ఎక్కడ? అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కేంద్రాన్ని ప్రశ్నించారు. దేశంలో విద్యా సంస్థల్లో మహిళల భద్రతను కాపాడే వ్యవస్థలు ఎంత వరకు పనిచేస్తున్నాయో తెలియజేయాలన్నారు. అంతే కాకుండా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మరో ముఖ్య అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ రాష్ట్రాల్లో, ప్రత్యేకించి విశ్వవిద్యాలయల్లో డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరుగుతున్నదని ఎంపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ఈ ప్రమాదకర ధోరణిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇవ్వకుండా ముందుకు సాగిపోవడంతో, డా. కావ్యతో పాటు పలువురు సభ్యులు "న్యాయం చేయాలి.. జవాబు ఇవ్వాలి" అని డిమాండ్ చేస్తూ.. సభలో నిరసన వ్యక్తం చేశారు. దళిత మహిళా స్కాలర్‌పై జరిగిన ఘటనపై ప్రభుత్వం స్పందించాలని, మహిళా విద్యార్థుల భద్రతకు బలమైన వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేసారు.

## ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు



**మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**
మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్-8,ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని సోమవారం మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.జిల్లాలోని నస్పూర్ లో గల ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)పి.చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఆ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ..ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు.ఆ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారాలు, పరిశ్రమల అభివృద్ధికి ఆధునాతన వ్యూహాలు అవసరం

» ప్రముఖ వ్యాపార అభివృద్ధి వ్యూహకర్త వేణు కల్యాణ్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో,డిసెంబర్ 8**
వ్యాపార రంగాలలో అభివృద్ధి సాధించేందుకు మార్కెటింగ్ విస్తరించడం, సేల్స్ పెంచుకోవడం, టీమ్ రెస్పాన్సిబిలిటీస్, క్యాష్ ఫ్లో ఇష్యూస్, ప్రాఫిటేబుల్ బిజినెస్ మోడల్, హై పర్ఫార్ టీమ్ నియమించుకోవడం తదితర అంశాలు ప్రధానమైనవని ప్రముఖ వ్యాపార అభివృద్ధి వ్యూహకర్త వేణు కల్యాణ్ అన్నారు. యునిక్ లైఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'వ్యాపార రంగంలో ఎలా అభివృద్ధి సాధించాలి?' అనే అంశంపై 'అల్టిమేట్ బిజినెస్ మాస్టరీ' వర్క్ షాప్ హైదరాబాద్ బేగంపేటలోని తాజ్ వివంటాలో సోమవారం జరిగింది. యునిక్ లైఫ్ ఆర్గనైజేషన్ సమన్వయకర్తలు సుశీల్ కుమార్ ఎర్రగుంట్ల, సతీష్ కుమార్ వనపర్తి, అర్చన నేతృత్వంలో జరిగిన ఈ వర్క్ షాప్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి సర్వీస్, ఇండస్ట్రీస్, టెక్స్టైల్, హాస్పిటాలిటీ మానేజ్మెంట్, ఎంఎస్ఎంఈ, రియల్ ఎస్టేట్, నెట్ మార్కెటింగ్, ఇన్సూరెన్స్ తదితర రంగాలకు చెందిన సుమారు 300 మంది పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ ను ఉద్దేశించి వేణు కళ్యాణ్ మాట్లాడుతూ.. వ్యాపార సందేహాలపై, వ్యాపార రంగాల్లో విజయాలు సాధించడానికి సరైన దిశానిర్ధేశం చేశారు. ప్రధానంగా వ్యాపార వృద్ధి వ్యూహాలలో కొత్త మార్కెట్లలోకి విస్తరించడం (మార్కెట్ విస్తరణ), కొత్త ఉత్పత్తులు లేదా సేవలను అభివృద్ధి చేయడం (ఉత్పత్తి అభివృద్ధి), ఉన్న మార్కెట్లలో అమ్మకాలను పెంచడం (మార్కెట్ వ్యాప్తి) మరియు కొత్త మార్కెట్ల కోసం కొత్త ఉత్పత్తులను సృష్టించడం (వైవిధ్యీకరణ) తోపాటు వ్యాపార కార్యకలాపాలు, సామర్థ్యం మరియు కస్టమర్ చేరువను మెరుగుపరచడానికి కొత్త సాంకేతికతలను తెలిపుతూ, ఆర్గనైజేషన్ కల్చర్, వాల్యూస్ ఎలా క్రియేట్ చేయాలి, బిజినెస్ ఆటోపైలెట్ మోడ్ ఎలా పెట్టుకోవాలి తదితర అంశాలపై వేణు కల్యాణ్ మార్గనిర్ధేశం చేశారు. ప్రతిఒక్కరికి అర్ధమయ్యే విధంగా పూర్తిగా తెలుగులోనే జరిగిన ఈ వర్క్ షాప్ లో 'బిజినెస్ నెట్ వర్కింగ్' ఉపయోగాల'పై గెస్ట్ స్పీకర్ బిజినెస్ నెట్ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనాషా, 'బిజినెస్ లీడర్ షిప్' అంశంపై ఎఫ్.టి,సి.సి.ఐ అధ్యక్షులు ఆర్. రవికుమార్ ప్రసంగించారు.

## సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ అభ్యర్థులకు నియమావళి



**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 8**
మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ నెల 14వ తారీఖున నిర్వహిస్తున్న రెండవ విడత సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నియమావాలి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 14న నిర్వహిస్తున్న స్థానికల ఎన్నికలు సజావుగా శాంతియుత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలన్నారు సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమవారళిని పాటించాలని సూచించారు ఎన్నికల నియమవారళిని అతిక్రమించవద్దని తెలిపారు ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు వాహనాలు మైక్ పెర్మిషన్లు ఇతర విషయాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు మండల ఎన్నికల సహాయ వేయ పరిశీల కురాలు రశ్మిని తాసిల్దార్ జోష్నా సీఐ దేవయ్య ఎస్సై కిరణ్ కుమార్ ఆయా గ్రామాల సర్పంచ్ వార్డ్ అభ్యర్థులు పాల్గొన్నారు

## గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు
## ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్ష

**తెలుగు వెలుగు అమరావతి,డిసెంబర్8**
తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఎపి సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సమ్మిట్ దృష్ట్యా ట్విట్టర్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదస్సు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం నుంచి రెండు రోజులపాటు అత్యంత వైభవంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే, గత మూడు రోజుల క్రితం ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి నివాసంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన విషయం తెలిసిందే.
సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. తాను తప్పకుండా వస్తానని సీఎం చంద్రబాబు చెప్పారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు హాజరు కావాల్సిఉన్నా, ముందస్తు షెడ్యూల్ కారణంగా రాలేక పోయారు. హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజుల పాటు ఘనంగా జరగనుంది. ఇందుకోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది అతిథులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు ఆరు వేలమంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ గేటు నుంచి సమ్మిట్ వేదిక వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు చేస్తున్నారు. అతిథుల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణకు ఎంతో విలువైన పెట్టుబడులు వస్తాయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.

# పరకాలలో బిజెపి అభ్యర్థులు బీఆర్ఎస్ లో చేరిక



**పతి, భూపాలపల్లి నియోజకవర్గ ప్రతినిధి**
హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రానికి చెందిన 5వ వార్డు బీజేపీ అభ్యర్థి వంగ నాగరాజు, 3వ వార్డు స్వతంత్ర అభ్యర్థి దామెర హరీష్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. సోమవారం వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# గీసుకొండలో పోలీసుల ఖవాతు



**పతి, భూపాలపల్లి నియోజకవర్గ ప్రతినిధి**
వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని గీసుకొండ పోలీసులు ఖవాతు నిర్వహించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు శాంతిభద్రతలను పటిష్టం చేయడానికి మండల కేంద్రంలో భారీ కవాతు నిర్వహించారు. ప్రధాన రహదారులు, చౌరస్తాలు, ఇతర ప్రాంతాల్లో పర్యవేక్షిస్తూ, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, చట్ట వ్యవస్థను కాపాడడం లక్ష్యంగా ఈ కవాతు చేపట్టారు.

# గ్రామాలు మారాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి



**పతి, భూపాలపల్లి నియోజకవర్గ ప్రతినిధి**
పరకాలలోని కామారెడ్డి పల్లి, అలియాబాద్, పోచారం, వేల్లంపల్లి, హైబోతుపల్లి, వెంకటాపురం, లక్ష్మీపురం, పైడిపల్లి, నాగారం గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆయన అన్నారు.

# పరకాల వైద్యులకు సైబర్ నేరగాళ్ల టోకరా

**పతి, భూపాలపల్లి ప్రతినిధి**




వరంగల్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గత వారం హన్మకొండ జిల్లా ఌ పరకాలకు చెందిన ముగ్గురు వైద్యులు ఇన్‌స్టాగ్రామ్‌లో మోనార్క్ నెట్‌వర్క్ క్యాపిటల్ ప్రకటన చూసి, తమ వివరాలు నమోదు చేసుకున్నారు.ల ఌ.
గుర్తు తెలియని వ్యక్తులు వాట్సప్ ద్వారా సంప్రదించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి, వారిని ఒక వాట్సప్ గ్రూప్‌లో చేర్చారు. వైద్యులు కొంత డబ్బు పెట్టుబడి పెట్టగా, కొంత తిరిగి చెల్లించారు. నమ్మకం పెరిగిన తర్వాత, ముగ్గురు వైద్యులు వేర్వేరుగా సుమారు రూ.2.50 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఆ డబ్బులు గ్రూప్ ఖాతాలో కనిపించినా, వాటిని తీసుకోలేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించి, ఈ నెల 3న సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆదివారం దర్యాప్తు చేపట్టారు.

# మేడ్చల్ జిల్లా పోచారం సర్కిల్ కొర్రెములలో

## » హైడ్రా కూల్చివేతలు

**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు**
మేడ్చల్ జిల్లా పోచారం సర్కిల్ కొర్రెముల రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 747, 750 లో గల 1034 గజాల పార్క్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై అధికారులు చర్యలు చేపట్టారు. కాలనీ వాసులు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో, అధికారులు విచారణ జరిపి పార్క్ స్థలాన్ని చుట్టుముట్టిన కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసి స్థలాన్నిసోమవారం స్వాధీనం చేసుకున్నారు. వెంటనే స్పందించిన అధికారులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# పరకాలలో కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్ళు బీఆర్ఎస్ లో చేరిక





**పతి, భూపాలపల్లి నియోజకవర్గ ప్రతినిధి**
హనుమకొండ జిల్లా దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన రాంబాబు, మార్క మహేందర్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గండు రాము, నాయకులు నూకల వీరేశం, సర్పంచ్ అభ్యర్థి గండు దివాకర్, గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా, పరకాలలో ఈ చేరికలు జరిగాయి.


**» 50 మంది మహిళా నాయకురాళ్ళు బీఆర్ఎస్ లో చేరిక**

వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది మహిళలు, సంగేమ్ సొసైటీ డైరెక్టర్ గోపతి రాజకుమార్, మాజీ ఉప సర్పంచ్ గోపతి సారంగంలు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. సోమవారం వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికలతో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరింది.

# హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం

## » బీటెక్ విద్యార్థిని మృతి

**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం శివనగర్ కు చెందిన దాసరి భాస్కర్ కుమార్తె హాసిని (18) ఘట్ కేసర్, యంనంపేటలోని శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ హాస్టల్లో ఉంటోంది. భువనగిరికి చెందిన అక్షయ్ ఆమెకు ఇంటర్లో స్నేహితుడు.ఉప్పల్లో డిగ్రీ చదువుతున్నాడు.
అక్షయ్ స్నేహితుడు ముత్తు పుట్టినరోజు కావడంతో హాసిని, అక్షయ్ శనివారం ఉప్పల్ వెళ్లి అర్ధరాత్రి దాటాక హాస్టల్ కు బయలుదే రారు.
వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారి వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి పడిపోగా హాసిని తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందింది. అక్షయ్ ను ఆస్పత్రిలో చేర్చారు.
హాసిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కత్తులతో పొడిచి, తుపాకీతో కాల్చి రియల్టర్ దారుణ హత్య



**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు**
హైదరాబాద్ శివారు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రియల్టర్ ఘంటా వెంకటరత్నం (50)ను దుండగులు దారుణంగా హత్య చేశారు. ఉదయం స్కూటీపై వెళ్తున్న అతడిని అడ్డుకొని కత్తులతో దాడి చేసి, తుపాకితో కాల్చి, రాయితో తలపై కొట్టి పరారయ్యారు. జంటహత్యల కేసులో నిందితుడిగా ఉన్న వెంకటరత్నాన్ని ప్రత్యర్థులే చంపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన సీసీటీవీలో రికార్డయింది.

# వర్షకొండ మల్లన్న జాతరల

## » ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు

**గాజెంగి మహేశ్వర్, తెలుగు వెలుగు మెటుపల్లి**



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామి ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూలమాలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

## » కోరుట్ల సీఐ విజయకుమార్




**కొండబత్తిని అమర్ నాథ్, తెలుగు వెలుగు**
జగిత్యాల జిల్లా కోరుట్ల పరిధిలోని సంఘం, నాగులపేట్, మోహన్ రావు, చిన్న మెట్పల్లి, మాదాపూర్ గ్రామాలలో ఆదివారం పోలీసులతో కలిసి సీఐ విజయకుమార్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ చిరంజీవి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో పోలీసుల కవాతు

## » ఎన్నికల్లో శాంతి భద్రతలు కాపాడుకోవాలి




**గాజెంగి మహేశ్వర్,తెలుగు వెలుగు మెటుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వెల్లుల్ల, జగ్గాసాగర్ గ్రామాలలో ఆదివారం మెట్ పల్లి సర్కిల్ పోలీసులు జెండా కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి సీఐ మాట్లాడుతూ, మంగళవారం జరిగే ఎన్నికల్లో శాంతిభద్రతలకు ఎవరైనా భంగం కలిగిస్తే సహించేది లేదని, ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఓటర్లను ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే మెట్ పల్లి పోలీసులను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

# కోరుట్ల అయ్యప్ప పడిపూజ



**కొండబత్తిని అమర్ నాథ్, తెలుగు వెలుగు**
కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప ఆలయ ఆవరణలో 3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి అయ్యప్ప 18వ దీక్షా పడిపూజ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ అధ్యక్షులు గురుస్వామి అంబటి శ్రీనివాస్‌కు రూ. 25,116 విరాళం సమర్పించారు. 13వ తేదీ శనివారం ఉత్తర నక్షత్ర వేడుకలు, అయ్యప్ప గిరి ప్రదక్షిణ వంటి కార్యక్రమాలు ఉన్నందున భక్తులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం కార్యవర్గ సభ్యులు, దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ ఆలోచన అభినందనీయం

## సిఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ వెల్లడి

**– ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు**

**తెలుగు వెలుగు హైదరాబాద్,డిసెంబర్8**
ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆదిలావుంటే తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ విజన్‌ను ఈ సమిట్ ప్రతిబింబిస్తోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అన్నారు. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నాం. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోంది. డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసింది. దేశంలో తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లో తయారయ్యే యూవీలను సైన్యానికి అందిస్తాం. ప్రపంచమార్కెట్‌లోనూ విక్రయిస్తాం. రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం. లాజిస్టిక్స్‌లో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. రూ.4వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నాం. రాష్ట్రంలో జిల్లాలను కలిపే రహదారులను అదానీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.2వేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసిందని కరణ్ అదానీ పేర్కొన్నారు.

# తప్పులను ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదు

# రాయచోటిలో ప్రజాస్వామ్యం పై ముసుగు దొంగల దాడులు

**●వైఎస్ఆర్ సీపీ వారిపై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి**

**రాయచోటి తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 8**

అధికార పార్టీ తప్పులను ప్రశ్నించిన వారిపై దాడులా చేయడం ఏంటని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటిలో వైఎస్ఆర్ సీపీ వర్గీయులపై జరుగుతున్న దాడులపై సోమవారం రాయచోటి లోని ఎస్ పి కార్యాలయానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డి లు వెళ్లి ఎస్ పి ధీరజ్ కునుబిల్లికి వినతి పత్రం సమర్పించి, పూర్తి విషయాలను వివరించారు. అనంతరం మీడియాతో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం బీసీ నాయకుడు విజయభాస్కర్‌పై జరిగిన పాశవిక దాడి రాయచోటి పరిస్థితులపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దాడి చేసి, తీవ్రమైన గాయాలతో పడిపోయిన మనిషి ఫోటోలు తీసుకుని పరారయిన నిందితుల చర్య దారుణమన్నారు.

### బిసి లనే టార్గెట్ చేసుకుని దాడులు...

ఇది ఒక వ్యక్తిపై దాడి కాదు ఇది ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేపడుతున్న రాజకీయ దాడుల పరంపర. ప్రజల్లో భయపెట్టే వాతావరణం సృష్టించడం లక్ష్యం. ఈ రీతిలో ఓ మనిషిని హింసించడం ఎంతవరకు న్యాయం?" అని ప్రశ్నించారు.తాజా ఘటనలపై జిల్లా ఎస్పీకి వివరంగా ఫిర్యాదు చేసినట్లుఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ నేత వండాడి వెంకటేశ్వర్ల ఇంటిపై దాడి,జడ్పిటిసి రమాదేవి,మాజీ ఎంపీపీ రెడ్డేయ్య ఇంటిపై దాడి జరిగిందని, అలాగే మైనారిటీ కౌన్సిలర్ల పై దాడులు జరిగాయన్నారు. తరచూ జరుగుతున్న హింసా ఘటనలకు ఇప్పటివరకు ఒకరు కూడా అరెస్టు కాకపోవడం విచారకరమని అన్నారు. వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులపై దాడులు



జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు.

ముసుగులు వేసుకుని దాడులు చేయడం కూటమి ప్రభుత్వానికి ఇదే రాజకీయమా?ముసుగుల విధానం ఏంటి? ముఖం దాచుకుని దాడులు చేయడం ఏమిటి? ఇలా బెదిరిస్తే మేము భయపడతామా?" అని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గొంతును అణగదొక్కడానికి బలప్రయోగం చేసుకోవడం ప్రజాస్వామ్య పరాభవమని అన్నారు.చట్టాన్ని నమ్ముతున్నాం కానీ నమ్మకం కోల్పోయే పరిస్థితి రాకూడదుఎస్పీతో జరిగిన సమావేశంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టుగా తెలిపారు. సంయమనంతో ఉన్నాం కానీ నమ్మకం కోల్పోయే పరిస్థితులు వస్తే మేమూ స్పందించాల్సిందే" అని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

### ముసుగులు వేసుకుని దాడులు చేస్తున్న వారి బండారం బయటపడాలి..

భవిష్యత్తులో ఎవ్వరైనా ఇలాంటి దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండానిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలనిశ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. దాడులు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి హామీ ఇచ్చారు: ఆకేపాటి అమరనాథ రెడ్డి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన వైఎస్ఆర్ సీపి రచ్చబండ కోటిసంతకాలు పూర్తయిన ప్రతులును ప్రతి నియోజక వర్గ కేంద్రంలో 10 వ తేదీన జెండా ఊపి,జిల్లా కేంద్రానికి పంపడం జరుగుతుందని వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం నుంచి 15 వ తేదీన విజయవాడ లోని



వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన ప్రతులును 17 వ తేదీన గవర్నర్ కు వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ అందచేయడం జరుగుతుందన్నారు.రాయచోటి లో బిసి నాయకుడు విజయ భాస్కర్ పై జరిగిన దాడిని మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,తదితర నాయకులతో కలసి ఎస్ పి కి పిర్యాదు చేశామని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎస్ పి హామీ ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, గాలివీడు మండల వైఎస్ఆర్ సిపి కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, వైఎస్ఆర్‌సీపీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,గాలివీడు మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, షబ్బీర్, గౌస్ ఖాన్, మహేష్ రెడ్డి, ఆల్తాఫ్, సుగవాసి శ్యామ్, మేధావుల ఫోరమ్ కన్వీనర్ జానం రవీంద్ర యాదవ్,అన్నా సలీం, జి ఎం డి ఇర్షాద్, కొత్తిమీర ప్రసాద్, జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి,వాసుదేవ రెడ్డి, ట్రేడ్ యూనియన్ చిన్న సంజీవయ్య, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, పేయల శివశంకర యాదవ్, మైనారిటీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవాజ్ క్రిష్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, జిల్లా మైనారిటీ కార్యదర్శి నియాజ్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు నరేష్ స్వామి, బీసీ యువజన నాయకుడు రమేష్, శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, సురేష్ రెడ్డి, గజేంద్రరెడ్డి, రాచపల్లె మహేశ్వర రెడ్డి,ఖలీల్, బార్ సిద్దారెడ్డి, అమీర్,జావీద్ మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మండలంలో పోలీసులు వివిధ గ్రామ వీధులలో కవాతు నిర్వహించారు. ఓటర్లు భయబ్రాంతులకు ప్రలోభలకు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోండి








**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి మండలంలోని వివిధ
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో పోలీసుల కవాతు
భువనగిరి రూరల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని తుక్కాపురం మరియు బండసోమారం గ్రామాలలో సిఐ చంద్రబాబు సర్ ఆధ్వర్యంలో భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ అనిల్ కుమార్ మరియు వారి సిబ్బంది గ్రామ వీధులలో కవాతు నిర్వహించారు. ఓటర్లు భయబ్రాంతులకు లోను కాకుండా, ప్రలోభలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సిఐ మరియు ఎస్ ఐ సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిని పరామర్శించిన జన్నారం మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజాఫర్

**మాజీ జడ్పిటిసి పంకజ**

**ఖానాపూర్ నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 08**



జన్నారం మండలం మొర్రిగూడెం గ్రామ సర్పంచి అభ్యర్థి కామెర రాజు చంద్రశేఖర్ మంగళవారం రోజున మీటింగ్ వెళ్తున్న సమయంలో పైడిపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలో ప్రమాదంలో గాయాలు కావడంతో ఈ విషయం తెలుసుకున్న జన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి పంకజ వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పల్నాడులో అమృత ఆరోగ్య పథకం ప్రారంభం

**●45 మంది అనాథ పిల్లలకు 'అమృత ఆరోగ్యశ్రీ' కార్డులను అందజేసిన కలెక్టర్ కృతిక శుక్లా**

**తెలుగు వెలుగు న్యూస్,పల్నాడు జిల్లా, నర్సరావుపేట డిసెంబర్ 8**

ఏపీ రాష్ట్ర లోని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అనాథలు, నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమృత ఆరోగ్య పథకం' (డా. ఎన్.టీ.ఆర్. వైద్య సేవ పథకం)ను విస్తరించారు. సోమవారం జిల్లాలోని శిశు గృహ సంరక్షణ కేంద్రాల్లో (చైల్డ్ కేర్ సెంటర్లు) ఉంటున్న 45 మంది అనాథ పిల్లలకు 'అమృత ఆరోగ్యశ్రీ' కార్డులను అందజేశారు.

### ప్రధాన వివరాలు...

డాక్టర్ ఎన్.టీ.ఆర్. వైద్య సేవ పథకం (ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ఆరోగ్య బీమా పథకం)ను 'అమృత ఆరోగ్య పథకం'గా పునర్నామకరణ చేసి, అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు వంటి అణగారిన



వర్గాలకు విస్తరించారు. ఈ కార్డులతో ప్రతి బెనిఫిషియరీకి సంవత్సరానికి రూ. 2.50 లక్షల వరకు ఉచిత చికిత్స అందుబాటులోకి వస్తుంది. ఇది 1,500కి పైగా వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్స, కిడ్నీ లేదా గుండె సంబంధిత సమస్యలకు వర్తిస్తుంది.

### జిల్లా స్థాయి లో

పల్నాడు జిల్లాలో ఈ పథకం అమలుకు మొదటి దశగా, శిశు గృహాల్లో ఉంటున్న 45 మంది అనాథ పిల్లలకు కార్డులు పంపిణీ చేశారు. ఈ పిల్లలు వివిధ చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, గురుకులాలు, శిశు సంరక్షణ కేంద్రాల నుంచి ఎంపిక చేయబడ్డారు. కలెక్టర్ కృతికా శుక్లా పిల్లలతో మాట్లాడుతూ ప్రభుత్వం వారి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుకు పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

ఆక్టోబర్ 8, 2025న ప్రకటించినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా 1,113 మంది అధికారులకు (ప్రస్తుతం 2,812 మంది బెనిఫిషియరీలతో) ఈ పథకం విస్తరణ జరుగుతోంది. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'పేదలకు పాలిటిక్స్ కాదు, పాలసీస్' అనే సంకల్పంలో భాగం. ఇప్పటికే రాష్ట్రంలో 3 కోట్ల మందికి పైగా ఆరోగ్యశ్రీ కవరేజ్ ఉంది.

### ప్రయోజనాలు..

ఉచిత చికిత్స అమలు అవుతుంది. ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ. 2.50 లక్షల వరకు కవరేజ్ చేస్తుంది. గుండె, క్యాన్సర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, న్యూరో సర్జరీలు మొదలైనవి ఉన్నాయి. ఆధార్, రేషన్ కార్డ్ ఆధారంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ పథకం అమలుతో పల్నాడు జిల్లాలోని అనాథ పిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం తగ్గుతుందని, వారి భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి,




**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**తెలుగు వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 8, 2025: మంచిర్యాల**

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 9వ తేదీన తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మన టిడిపి యాప్ టాపరలును సన్మానించిన మండల అధ్యక్షుడు మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 8**

లక్కిరెడ్డిపల్లి టౌన్ లోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు మన టీడీపీ లో వినియోగంలో పార్టీ నుంచి వచ్చే కంటెంట్ ను ఎప్పటికప్పుడు సోషల్ మాధ్యమాల్లో ఫేస్బుక్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ వంటి అన్ని సోషల్ మాధ్యమాల్లో షేర్ చేస్తూ ప్రజలకు చేరవేస్తూ రాష్ట్రస్థాయిలో మన టిడిపి యాప్ లో టాపర్ లుగా నిలిచి అంతేకాకుండా మై టిడిపి ఆప్ లో డోర్ టు డోర్ ప్రోగ్రాం లో100%చేసి మండల స్థాయిలో మొదటిలో నిలిచిన మండ్ల రామాంజనేయులు మరియు బాలే పెద్ద రెడ్డి యాదవ్ లు టీడీపీ లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు యనమల మదన్మోహన్ దృశ్యాలవతో సన్మానించి భవిష్యత్తులో ఇంకా ఈ కార్యక్రమాలను బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని వీళ్లే కాకుండా పార్టీ కోసం



పనిచేసే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని తెలియజేశాడు

రామాంజనేయులు పెద్దారెడ్డయ్య యాదవ్ లు ను ఉద్దేశించి మదన్ మోహన్ మాట్లాడుతూ...

ఇద్దరు టిడిపి కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేసి, పార్టీలో నాయకులు గా ఎదిగారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో వారి తమ్ముడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తో అదేవిధంగా నాతో మరియు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో క్రమశిక్షణ గల విలువలతో మెలుగుతున్నారని తెలిపారు.

సన్మానించిన వారిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ క్లస్టర్ ఇంచార్జ్ శంఖారాపు జయరాం గారు,సర్పంచ్ లక్ష్మీనారాయణ, కేశవయ్య, బత్తిన దేవేంద్ర రెడ్డి, యాగంటి సుధీర్ కుమార్, డీలర్ అన్వర్ భాష, తెలుగు యువత పకీరయ్య, శివ మోహన్ నాయుడు, అబ్దుల్ రజాక్ , ఆవులు కుంట రమణ, తుమ్మల శ్రీధర్,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు,

# ఆవరణ వ్యవస్థల తక్షణ సంరక్షణ చర్యలే-జీవమనుగడకు మార్గం!

- ఆవాసాల విధ్వంసం అంచున జీవమనుగడ-తక్షణమే మారాలి మానవ వైఖరి.
- మనిషి కేంద్రంగా అభివృద్ధి సరి కాదు-పర్యావరణ సమతుల్యతే మన భవిష్యత్తు
- ప్రకృతి రక్షణకు ప్రతిజ్ఞ-ప్రతి ప్రపంచ పౌరుడి బాధ్యత
- పర్యావరణ సమతుల్యత లేకపోతే-జీవం లేని అభివృద్ధి నిష్ప్రయోజనం
- సమగ్ర జీవావరణ వ్యవస్థలంటే-సజీవ, నిర్జీవ ఘటకాల పరస్పర చర్య
- ఆవరణ వ్యవస్థలకు విఘాతం-మానవ కృత్రిమ చర్యల పర్యవసానం..
- పగడపు దిబ్బల నుండి భౌమ్యావరణం దాకా-ప్రమాదంలో అన్ని ఆవాసాలు..
- మానవ-కేంద్రీకృత అభివృద్ధి-పర్యావరణానికి ముప్పు..
- మానవ కృత్యాలతో పెరిగిన అసమతుల్యత-కనుమరుగవుతున్న జీవజాతులు
- బయో-జియో-కెమికల్ సైకిల్‌పై వేగవంతమైన మార్పులు-ఆవాస క్షీణతకు కారణం
- జీవమనుగడపై పెను ప్రభావం-ఆహారపు గొలుసు నుండి ప్రత్యుత్పత్తి దాకా క్షీణత..
- సుస్థిర అభివృద్ధి మార్గమే-జీవవైవిధ్య స్థిరత్వం
- ఆవరణాల సుస్థిరతే ధ్యేయం-నిరోధక అభివృద్ధి ప్రయోజనకారి కాదు
- సూక్ష్మస్థాయి అవగాహన- ఆవాస రక్షణకు కార్యాచరణ ప్రణాళిక
- ప్రపంచ పౌరుల బాధ్యత-విశ్వమానవ ప్రయత్నంతోనే భౌమ్యావరణ ఆరోగ్యం
- నిస్వార్థ జీవనం-రేపటి భవిష్యత్తు కోసం
- కృత్రిమ జీవన ప్రయాణం-ముందుతరాల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే
- అవసరానికి మించిన వనరుల వాడుక-జీవవైవిధ్యానికి విఘాతం
- ప్రకృతి రక్షణ సిద్ధాంతం-ప్రతి జీవికి సమాన హక్కు అనే ఆలోచనతో ముందుకు
- ఆవరణ వ్యవస్థల ఆరోగ్యమే - జీవమనుగడకు యోగ్యం"


**తెలుగు వెలుగు - హైదరాబాద్:**

**ఆవరణ వ్యవస్థలకు విఘాతం:**

పర్యావరణ వ్యవస్థలలో శిలావరణ వ్యవస్థ, వాయు ఆవరణ వ్యవస్థ (భౌమ్యావరణ వ్యవస్థ), జలావరణ వ్యవస్థ మరియు సముద్ర ఆవరణ వ్యవస్థలు అన్ని కలుపుకొని అన్ని జీవులకు అనుకూలమైన (మొక్కలకు, జంతువులకు (స్థూల, సూక్ష్మజీవులు)) జీవావరణ వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ వ్యవస్థలలో సజీవ, నిర్జీవ ఘటకాలు ఉండి పరస్పర చర్యలో ఏర్పడిన వ్యవస్థలుగా ఒక జీవావరణ వ్యవస్థ రూపుదిద్దుకుంటుంది. ఆవరణ వ్యవస్థ అనేది జీవులు




తమ పర్యావరణంతో బయోటిక్ మరియు అబియోటిక్ భాగాలు, పోషక చక్రాలు మరియు శక్తి ప్రవాహాల ద్వారా కలిసి ఉంటాయి. ఈ వ్యవస్థలలో ఒకదానికొకటి సహకరించుకొని బలమైన ఆవరణ వ్యవస్థగా రూపుదిద్దుకొంటాయి. సూక్ష్మంగా పరిశీలిస్తే పగడపు దిబ్బ పర్యావరణ వ్యవస్థలు అధిక ఉత్పాదక సముద్ర వ్యవస్థలు. ఎంతో గొప్ప జీవన అనుకూలనాలుగల ఈ భౌమ్యావరణం మానవుని కృత్రిమ చెర్యల వలన తమ వివిధ ఆవరణ వ్యవస్థల గుణాలను, సహజ తత్వాన్ని కోల్పోతున్నాయి. దీనివల్ల వివిధ ఆవరణ వ్యవస్థసలు జీవుల జీవనానికి ప్రతికులంగా మారి ఆవరణాల సుస్థిరతకు, జీవావరణ సమతుల్యానికి భంఘం వాటిల్లి జీవజాతుల మనుగడలేకుండా పోయి విలుప్తమవుతున్నాయి. ఇలా జరుగకుండా ఉండాలంటే మానవుడు ఆవరణవ్యవస్థలను అర్ధంచేసుకొని వాటి మనుగడను కాపాడుకోవాలి. అప్పుడే అన్ని జీవులు వాటి ధర్మాన్ని నిర్వర్తించి జీవవైవిధ్యాన్ని కాపాడుకుంటాయి.




**ఆవాసాల రక్షణ ప్రపంచ పౌరుల బాధ్యత:**

ఆవాసాల సంరక్షణ అనేది ఒక అంతర్గత సమ్మేళిత చర్యలచే ప్రపంచ వ్యాప్తంగా విశ్వమానవా ప్రయత్నంగా అందరు కలిసి మాత్రమే చేపట్టవలసిన బాధ్యతతో కూడుకున్న పని. అప్పుడు మాత్రమే భౌమ్యావరణం ఆరోగ్యంగా ఉండి అన్నిజీవులకు సుస్థిరమైన జీవనాన్ని ఇవ్వగలవు. ఇందుకోసమే ప్రపంచమే వేదికలు అనేకదేశాల కలయిక కూటములు ఏర్పాటు చేసుకొని రకరకాలైన పర్యావరణ సమస్యల మీద ఎన్నో ప్రణాళికలు, పరిశోధనలు జరుపుతూ పరిష్కారం మార్గ రచనలు, కార్యాచరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. అనేక ఆవరణాలలో సమస్యలను గుర్తించి వాటికిపరిష్కార మార్గాలాను కనుగొని కార్యరూపం ఇస్తున్నారు. అయితే ఈ సందర్భంలో ఆవాస రక్షణకై స్వీయ, సామాన్య ప్రజల, ప్రభుత్వాల, అధికారుల, శాస్త్రజ్ఞుల, పరిశోధకుల, స్వచ్ఛంద సంస్థల దశ,




దిశా ప్రతీది అర్థం చేసుకొని ముందుకెళ్లే కార్యాచరణ, శాస్త్ర, సాంకేతికత అభివృద్ధి అంటూ ఒక్క మానవీయా వలయంలో ఒక్క మనిషికి మాత్రమే ప్రాధాన్యతనిస్తూ, మానవ కేంద్రంగా మాత్రమే అభివృద్ధి జరుగుతోంది. ఇది ఏ ఆవాస సహజత్వానికైనా ప్రమాదకరమే. కారణలెన్ని చెప్పుకున్నా మానవుని యొక్క కృత్యాలతో ప్రకృతి, పర్యావరణ, సహజవనరులపై అజమాయిషీ, అక్రమ ఆక్రమణ, విధ్వంసాల చర్యలకు ఎన్నో సజీవ, నిర్జీవ ఘటకాల మధ్యలో ఏర్పడే అసమతుల్యత వలన ఎన్నో జీవజాతులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. ఆవాసం ఏదైనా మానవ కృత్రిమ చర్యల వలన (ఆంత్రపోజెనిక్ ఆక్టివిటీస్) బయో జియో కెమికల్ సైకిల్ సహజ చక్రంలో మార్పులు అతివేగవంతంగా (రాపిడ్లీ) జరుగుతోంది. దీని ప్రభావం వలన ఆ ప్రభావిత ఆవాసం తన సహజత్వాన్ని కోల్పోతోంది. ఈ కారణాలే ఆ ఆవాస క్షీణనతకు ముఖ్యకారణం. ఈ ప్రభావం సంబంధిత ఎకోసిస్టం యొక్క సజీవ, నిర్జీవ ఘటకాలను నిర్వీర్యం చేస్తూ ఆ ఆవాస మనుగడ అంటే జీవమనుగడ (ఫ్లోరా మరియు ఫౌణ) పై ఫెను మార్పును చాలా వేగవంతంగా చూపిస్తుంది. జీవుల క్షీనతకు దారితీస్తుంది. ఈ మార్పు జీవుల యొక్క పుట్టుక, వాటియొక్క పోషణ, ఆహారపు గొలుసు, ఆహారపు వల, వాటి భిన్నమైన నివాసం, పెరుగుదల అభివృద్ధి, ప్రత్యుత్పత్తి, క్షీనత పై ప్రభావం చూపుతుంది, జీవ మనుగడ తలకిందులవుతుంది. అన్ని ఆవరణాలలో (భౌమ్య, జల, వాయు మరియు జీవ ఆవరణాలు) సహజవనరుల, జీవుల మనుగడకు ముప్పు వాటిల్లుతుంది.

**ఆవరణాల సుస్థిరతే ధ్యేయంగా అభివృద్ధి అవసరం:**


అభివృద్ధి అవసరమే, అభివృద్ధిని ఎవరం కాదనలేం, నిజమే అది తీసిపారేయలేని వాస్తవం కానీ, శాస్త్ర, సాంకేతికత, అభివృద్ధి ఏదైనా జీవమనుగడకు అడ్డంకి కాకూడదు. ఏదైనా ఒక ఆవరణం, ఆవాస విధ్వంసాలకు, వాటిలో జీవమనుగడకు నిరోధమైన అభివృద్ధి అభివృద్ధి ఎలా అనిపించుకుంటుంది? అలా మనవేతర జీవుల మనుగడను విస్మరించి అభివృద్ధి జరుపుతూపోతే చివరికి మానవుడు మాత్రమే మిగిలిపోతాడు. మరి మిగిలిన జీవులు అంతరించిపోయిన తర్వాత పర్యావరణ సుస్థిరత ఎలా సాధ్యమో ఆలోచించుకోవాలి. మానవుడు చేయాలనుకునే ప్రతీ ప్రణాళికా, అభివృద్ధి ఏదైనా ఒక్క మానవ సుఖానికి, వారియొక్క అభివృద్ధి కొరకుమాత్రమే కాకుండా అన్ని ఆవరణాలలోని అన్ని ఆవాసాల జీవరాశియొక్క మనుగడను, వాటి సుస్థిరతను కలుపుకొని మాత్రమే అభివృద్ధి జరగాలి. సూక్ష్మస్థాయికి వెళ్లి అర్థంచేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నది. అలా అర్థంచేసుకున్నపుడే ఆవాస రక్షణార్థం మనం ఎలాస్పందించాలో, భవిష్యత్తులో వాటిరక్షానకోసం మనవంతు బాధ్యత, కర్తవ్యం ఏమిటో, మనం ఏంచెయ్యాలో, ఎక్కడినుండి మొదలు పెట్టాలో ఏ ప్రణాళిక ఎలా తయారుచేసుకోవాలో అర్థమవుతుంది. అప్పుడు మాత్రమే మిగతా




జీవులతోపాటు మనిషి మనుగడ సాగించగలడు.

**నిస్వార్థ పర్యావరణ జీవనం ఎంతో అవసరం:**

మనిషి తమ సుఖసౌలభ్యం కోసం కృత్రిమ జీవన ప్రయాణం సాగిస్తున్నాడు. జీవపరిణామ సిద్ధాంతాన్ని సైతం లెక్కచేయక పర్యావరణ ఆధిపత్యధోరణి అవ్వాజంభించి అనేక పర్యావరణ కాలుష్య సమస్యలు, కృత్రిమ చర్యలద్వారా సహజ విపత్తులకు కారణభూతుడే కాకుండా జీవవైవిధ్యానికి విఘాతం ఏర్పరచి అనేక సమస్యలను కోరితెచ్చుకొని బాధలను అనుభవిస్తున్నాడు ఒక్కొక్కరారి తామేకాక చుట్టువున్న జీవవైవిధ్యానికి ప్రమాదకరంగా మారుతున్నాడు. ప్రకృతి ఈ కృత్రిమ ప్రయాణంలో తమ సుఖ జీవనమే, తమస్వీయానందమే కేంద్రంగా ముందుతరాల సహజ జీవన విధానాన్ని మరిచి పర్యావరణ విఘాతం కలిగిస్తూ ప్రస్తుతం అవసరానికిమించి విచ్చలవిడిగా వనరుల వాడుక (కనీస అవసరాలకుమించి) అతిగా వాడుతూ




రేపటితరాలకు మిగిల్చకుండా భవిష్యత్తును అంధకారంలోకి నెడుతూ అనాలోచితంగా వనరులను ఇప్పుడే మింగేస్తున్నాడు. సహజ వనరులను, ఆవరణాలను కాలుష్యకొరల్లోకి నెట్టేస్తూ ఆవరణ వ్యవస్థల మనుగడకు అవరోధం కలిగిస్తున్నాడు. ఇలా చేస్తుపోతే జీవమనుగడ ఆగిపోతూ అసలు జీవమే లేకుండా పోతుంది. ఆ ఆగిపోయే జీవంలో మానవుడే మొదటి స్థానంలో ఉంటాడు.

**పర్యావరణ సమత్తూలయతే ధ్యేయంగా:**

పర్యావరణ సమస్యలను సొంత కృత్రిమ చెర్యలతో కాకుండా పర్యావరణహింతంగా తమ జీవనాన్ని కొనసాగించుకోవాలి. అలా ఉండాలంటే, అదే జరగాలంటే ఏ ఆవరణ వ్యవస్థలోనైనా, ఆవరణంలోనైనా, ఏ ఆవాసంలోనైనా మానవుడు ప్రకృతి, పర్యావరణ, సహసజ వనరులను అర్థంచేసుకొని సహజత్వాన్ని పునికిపుచ్చుకొని సహజ జీవనానికి కట్టుబడి జీవిస్తూ ప్రకృతి రక్షణ సిద్ధాంతాన్ని అర్థంచేసుకొని ముందుకెళ్లాలి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపి ఆవరణ ఆవాస అభివృద్ధికి పాటుపడాలి. మానవుడు స్వార్థం విడిచి "ఈ భూమిపై ఉన్న అన్ని ఆవరణాల ఆవాసాలు అన్ని జీవులకు సమానమని, ఈ భూమిపై అన్ని జీవులకు సమానమైన జీవించే హక్కు ఉందనే ఆలోచనతో ఉందుకు సాగాలి. ప్రతీ పౌరుడు ప్రపంచ క్షేమమే తమ ధ్యేయంగా, పర్యావరణ సమతుల్యతదిశగా అలోచించి నిజజీవిత ప్రవర్తన మార్చుకొని, ప్రకృతి పర్యావరణ రక్షణకు అనుకూలంగా ప్రవర్తిస్తూ జీవించడం అలవాటు చేసుకోవాలి. అలా మనిషి తమను తాము ప్రకృతి సహజ సిద్ధతకు అనుకూలంగా మార్పు చేసుకొని జీవించినప్పుడే ఈ భూమిపై జీవమనుగడ కొనసాగుతుంది. అదే ఈ భూమికి, ఆవరణ వ్యవస్థలకు, అన్ని జీవులకు సుభిక్షం, సురక్షితం.

- రవిబాబు పిట్టల, ఫార్మర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, జే.ఎన్.టీ.యు.హెచ్., హైదరాబాద్ %౦% జాయింట్ సెక్రెటరీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, తెలంగాణ, భారత్.

## బోనం సమర్పించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట దంపతులు

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 8:**

మహాదేవ్‌పూర్ మండలం బెగులూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జునస్వామి జాతరలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పాల్గొని స్వామివారికి బోనం సమర్పించారు. గ్రామంలో రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం స్వామివారిని దర్శించుకుని బోనం సమర్పించారు.ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతుల ను నిర్వాహకులు, ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాని అందజేశారు.



## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

- ప్రతి అభ్యర్థి గెలుపు కోసమే పని చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 8:**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రబుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందని, పల్లె ప్రగతికి బాటలువేసిందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతు పర్చిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో గులాబీ కండువా వేసుకుంటే ఆదరిస్తూ ఆశీర్వదిస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఇప్పటికి గులాబీ కండువా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ రద్దు

-త్వరలో కొత్త కమిటీ ఎన్నిక

**తెలుగు వెలుగు ప్రతినిధి సూర్యాపేట, డిసెంబర్ 08:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా కమిటీ రద్దయినట్లు ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ప్రకటించారు. అదే విధంగా ఈ జిల్లాకు చెందిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాయిని శ్రీనివాస రావు పదవి కూడా రద్దయిందని చెప్పారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా కమిటీలో ఇప్పటి వరకు కొనసాగిన అధ్యక్ష కార్యదర్శులు, ఇతర బాధ్యులకు టీడబ్ల్యూజేఎఫ్ తో ఎటువంటి సంబంధం లేదని, సంఘం పేరుతో ఎలాంటి కార్యక్రమాలు చేయరాదని ఆయన అన్నారు. గతనెల 15వ తేదీన



హైదరాబాద్ లో జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు జిల్లా, రాష్ట్ర కమిటీలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. సంఘం నుంచి బహిష్కరణకు గురైన బసవపున్నయ్యతో కలిసి సంఘం వ్యవస్థాపక సభ్యులను విభేదించి, ఫెడరేషన్ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిని సంఘం నుంచి శాశ్వతంగా తొలగించాల్సి వస్తుందని అన్నారు. తన ఆధ్వర్యంలో జరిగిన సూర్యాపేట జిల్లా మహాసభ జరిగి, జిల్లా కమిటీ ఎన్నికై ఏడాది అవుతున్నా...ఇంత వరకు ఒక్క సమావేశం కూడా పెట్టకుండా, ఏ ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో కమిటీ ఎన్నిక చేయకుండా, సభ్యత్వం పెంచకుండా, వ్యక్తిగత ఎజెండాతో ఇష్టానుసారంగా వ్యవహరించి, సంఘం బాధ్యతల్లో ఉన్న తోటి జర్నలిస్టులపై దౌర్జన్యం చేయడం, రాష్ట్ర అధ్యక్షుడికి వ్యతిరేకంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడుతూ సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నారని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం,ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ వల్లాల జగన్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

» బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నికిత ధీరజ్ రెడ్డి

**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**

గ్రామపంచాయతీ పల్లెపోరులో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల ప్రచారం హొరాహొరీగా జరుగుతుంది. ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని ఆందోల్ మండలంలో కన్సాన్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా విద్యావంతురాలైన సోమన్నగారి నికిత ధీరజ్ రెడ్డి బరిలో నిలిచారు. ఈనెల 14న రెండవ విడత ఎన్నికల పోలింగ్ ఉండడంతో ఇంటింటా ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు గ్రామస్తుల సంపూర్ణ మద్దతు ఉందన్నారు. ప్రజల ఆశీస్సులు నాకే ఉన్నాయని ఆమె ధీమాను సైతం వ్యక్తం చేశారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతామని బీఆర్ఎస్ అభ్యర్థి నిఖిత దిరాజ్ అన్నారు.




## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని జె కె ఏ షోటోఖాన్ కరాటే విద్యార్థుల ప్రతిభ.

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 8:**

ఆదివారం జగిత్యాల లో పవన్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జె కె ఏ షోటోఖాన్ కరాటే ఇనిస్ట్రటర్ కోంద్ర నాగరాజు గారి ఆధ్వర్యంలో 11 విద్యార్థులు పాల్గొని 4 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, 4 బ్రాంజ్ మెడల్స్ గెలుపొందటం జరిగింది. రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జె. కె. ఏ షోటో ఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యకుడు నూకల బాణయ్య గారు, పీడీ కొమురోజు శ్రీనివాస్ గారు కరాటే మాస్టర్స్ బొడ్డేళ్ల ఇంద్రాణి, పొట్ల శ్రవణ్ కుమార్, దేవాన్ష్ అభినందిచారు.

# మోసపోతే గోసా పడతాం అని కేసీఆర్ చెప్పినట్టే జరుగుతుంది

- ఓడిపోగానే పారిపోయిన వ్యక్తికి మాట్లాడే హక్కు లేదు
- కాంగ్రెస్ పార్టీతో కష్టాలు తప్పవు
- బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్‌లను గెలిపించండి - అభివృద్ధి నా బాధ్యత
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**తెలుగు వెలుగు ప్రతినిధి కమలాపూర్ డిసెంబర్ 8**
మోసపోతే గోసపడతామని కేసీఆర్ చెప్పిన విధంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నడుస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, గూడూరు, భీంపల్లి గ్రామాల్లో జరిగిన రోడ్‌షోల్లో ఆయన మాట్లాడుతూ నేను ఈ ప్రాంతం నాయకుడినే అని చెప్పుకునే ఒక ప్రజా ప్రతినిధి, ఒక్కసారి ఈ ప్రాంతంలో ఓడిపోగానే వేరే ప్రాంతాల నుంచి పోటీ చేసేందుకు వెళ్లాడు.
కానీ నేను ఈ ప్రాంతాన్ని పట్టుకుని, ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తిని.
వేరే ప్రాంతం నుంచి వచ్చి “మీ నాయకుడ్ని” అని చెప్పే వారిని ప్రజలు నమ్మకూడదని చెప్పారు.
కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ వచ్చాక రాష్ట్ర ప్రజలకు కష్టాలు తప్పట్లేదని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లారని తెలిపారు.రైతులకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటుతో రైతును రాజు చేశారని గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలన్నీ నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే ఇప్పటికీ నడుస్తున్నాయని తెలిపారు.
కళ్యాణలక్ష్మి -1,16,000తోపాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.
కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా క్యూ లైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.
మహిళలకు -2500, గ్యాస్‌పై -500 సబ్సిడీ, వికలాంగులకు -6000, వృద్ధులకు -4000 ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కదీ నెరవేర్చలేదని అన్నారు.
బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్‌ని గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, గూడూరు, భీంపల్లి గ్రామాల అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్‌లను గెలిపించాలని ప్రజలను కోరారు.

# భక్తజనం... స్వామి దర్శనం

- సోమవారం భీమేశ్వరాలయంలో భక్తుల తాకిడి





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీభీమేశ్వరాలయానికి సోమవారం భక్తుల తాకిడి పెరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చారు. భక్తుల రాకతో కల్యాణకట్ట, ధర్మ దర్శనం, శీఘ్రదర్శనం, స్పెషల్ దర్శనం క్యూలైన్లు, లడ్డు విక్రయ కేంద్రాలు పార్కింగ్ స్థలాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు మొదటగా కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి, పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనానికై గంటల కొద్ది క్యూలైన్లో నిల్చుని, స్వామివారికి ప్రీతికరమైన కోడెమొక్కులు కుటుంబ సమేతంగా చెల్లించి, స్వామి వారితో పాటు పరివార దేవతలను దర్శించుకున్నారు. గండా దీపంలో నూనె పోసి గండాలు తొలగాలని వేడుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో ఎల్. రమాదేవి తన సిబ్బందితో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, కూరగాయల శ్రీనివాస్ ఎడ్ల శివసాయి, భాను ఎస్పీఎఫ్ ఎస్సై మహేందర్, సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

- టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, పత్రిక కు అనుబంధ కాదు
- గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు
- త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు
- వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య





**తెలుగు వెలుగు ప్రతినిధి ఖమ్మం/డిసెంబర్ 08:**
అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హోటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు.
టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు, సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న
ప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.
ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతరం పోరాడుతోందని అన్నారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా, పూర్తిస్థాయి స్వతంత్రతతో టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు. గతంలో కొందరు సంఘం పేరును దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శించారు. ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వేతన భద్రత, వృద్ధాప్య పెన్షన్, అక్రిడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.
ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తీసుకునే ప్రతి పోరాటంలో
భాగస్వాములుగా ఉంటామని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టుల హక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు, త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, పాల్వాయి జానయ్య, రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖని ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యునిగా బొల్లం మధుబాబు ఏకగ్రీవ ఎన్నిక



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 08:**
గోదావరిఖని ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యునిగా బొల్లం మధుబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సర్వసభ్య సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా బొల్లం మధుబాబును ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం బొల్లం మధుబాబు మాట్లాడారు. తనపై నమ్మకంతో క్లబ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నందుకు అధ్యక్షులు మాధవరావు,, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యాంకుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. బొల్లం మధుబాబు ఎన్నిక పట్ల పాత్రికేయులతో పాటు పలువురు హర్ష వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రవరం వార్డు సభ్యులు



- కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ఇటీవల ఏకగీవ్రయిన వార్డు సభ్యులు మహేష్,సంపత్ లు సుమారు 25 మందితో కలిసి సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు కేటాయించిన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు..రుద్రవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు..

# శివారు ప్రాంతాలకు రాజన్న ఆలయ మట్టి తరలింపు

- నిల్వ చేయడానికి స్థలం లేకపోవడమే ప్రధాన కారణం
- రోడ్లు,భవనాల శాఖ ఈఈ శాంతయ్య



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అట్టి పనులకు సంబంధించి భారీ స్థాయిలో మట్టిని తీస్తున్నారు. తీసిన మట్టిని అక్కడే నిల్వ చేయాల్సి ఉండగా, వేములవాడ శివారు ప్రాంతాలైన జయవరం తదితర గ్రామాలకు తరలిస్తున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా తీసిన మట్టిని నిలువ చేయడానికి ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలో మాత్రమే నిల్వ చేయాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా ఇతర గ్రామాలకు మట్టి తరలించడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించి అమ్ముకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే విషయమై ఆర్ అండ్ బి ఈఈ శాంతయ్యను వివరణ కోరగా ఆలయ అభివృద్ధిలో భాగంగా తీసిన మట్టిని నిల్వ చేయడానికి వేములవాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో స్థలం లేకపోవడంతో జయవరం గ్రామ శివారు పంట పొలాల్లో నిల్వ చేస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా ఈ విషయంపై ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు ఉన్నతాధికారులు స్పందించి, లోతుగా విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- వేములవాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్
- రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశానుసారం వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెంల గ్రామంలో జిల్లా పోలీసులచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం,నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం ,బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్, ఆర్ఎస్ఐ తూర్పాటి శ్రీనివాస్, జిల్లా పోలీస్ సిబ్బంది, హోం గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

# వల్భాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్...





**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక డిసెంబర్ 8**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్లపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ,మాజీ ఉప సర్పంచ్,పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక.
- వరస చేరికలతో కాంగ్రెస్ పార్టీలో మరింత పెరిగిన జోష్..

సర్పంచ్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి ఒక్కొక్కరు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.2 ఏళ్ళలో అభివృద్ధి చేసి చూపెట్టిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తూ మాజీ ఎంపీపీ పల్లె రాజమల్లు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ మారుముల్ల రాజేందర్,దళిత సంఘ నాయకులు జీడి సమ్మయ్య,మాజీ వార్డ్ సభ్యులు,కుల సంఘాల నాయకులు,పలువురు సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీణవంకలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఓట్ చోరీపై మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంటింటి ప్రచారం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**


నరేంద్ర మోడీ ప్రభుత్వం ఓటర్ లిస్టులోని పేర్లను తొలగిస్తూ ఓట్ చోరీకి పాల్పడుతూ అధికారంలోకి రావడం జరుగుతుందని వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్ అన్నారు. సోమవారం ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశానుసారం స్థానిక నాయకులతో కలిసి పట్టణంలోని 169వ బూతులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బిజెపి పార్టీ ఓట్ చోరీ ఏవిధంగా చేస్తుందనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నరేంద్ర మోడీ కనుసన్నల్లో పనిచేస్తూ ఓట్ చోరీకి సహకరిస్తుందని, ప్రజలు అప్రమత్తతతో ఉండి అనునిత్యం ఓటర్ లిస్టులో తమ పేరు తమ కుటుంబ సభ్యుల పేర్లు ఉండే విధంగా చూసుకోవాలని ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు ఇన్నారం సాగర్ తదితరులున్నారు.

# ఆరెగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా - చాకలి శైలజ కుమార్

**-నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్**
**-ఆవుల రాజిరెడ్డి ఆశీర్వాదంతో గెలుపు ఖాయం**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 8**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చాకలి శైలజ కుమార్ తెలుగు వెలుగు ప్రతినిధితో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో బి ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాల పరిపాలనను నామరూపాలు లేకుండా బి ఆర్ ఎస్ పార్టీ అనే ఉనికి లేకుండా పోయిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇచ్చినటువంటి హామీలను ఒకటి ఒకటి నేరుగా నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం







ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని వారు తెలియజేశారు ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని రెండు సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని తాను ఆరెగూడెం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ తరపునుండి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆశీర్వాదాలతో ఆరెగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలవడం ఖాయం అని వారు ఆశ భవం వ్యక్తం చేశారు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసిన వారిది గెలుపని ధీమావత్యం చేశారు ఆరెగూడెం ఓటర్ మహాశయులు వారిని గెలిపిస్తే అంగన్వాడి పాఠశాల భవనం కోసం వారి శయాసక్తులుగా కృషి చేస్తామని అందరికీ అన్ని కుల మత విభేదాలు లేకుండా ఉండేవిధంగా కమిటీ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పరిపాలనలో గ్రామాల అభివృద్ధి కోసం చేస్తున్నటువంటి పనిలో భాగంగా గ్రామ సమీపంలో బుడ్డ వాగు బ్రిడ్జి కోసం 50 లక్షల రూపాయలను వెచ్చించి బ్రిడ్జి నిర్మాణాన్ని నిర్మిస్తామని తెలిపారు గత పరిపాలనలో బుడ్డవాగు బ్రిడ్జి నిర్మాణాన్ని పట్టించుకోని గత ప్రభుత్వమని ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం వలన బుడ్డా వాగు సమీపంలో ఉన్నటువంటి వ్యవసాయ పొలాలకు రైతులు వెళ్లాలంటే ఆరెగూడెం గ్రామం నుండి రెండు కిలోమీటర్లు వెళ్లవలసి వచ్చేదని బ్రిడ్జి నిర్మాణం వలన అరకిలో మీటర్ ఉంటుందని వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులకు ఎంతో సదుపాయంగా ఉంటుందని ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కాంగ్రెస్ నాయకులం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలపడంతో నాయకులు స్పందించి వెంటనే 50 లక్షల రూపాయలను అమలు చేశారని త్వరలోనే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ తరపునుండి ఆరెగూడెం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని వారిని గెలిపిస్తే ఆరెగూడెం గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడమే కాకుండా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తీర్చడం కోసం ఎల్లవేళలా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని వారు తెలియజేశారు

# బ్యాక్టీరియా పౌడర్ వాడకం పై రైతులకు అవగాహన



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో భాస్వరం కరిగించే బాక్టీరియా (పిఎస్బి)పౌడర్ వాడకంపై సోమవారం వేములవాడ మండల వ్యవసాయాధికారి సాయి కిరణ్ తన సిబ్బందితో రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పశువుల ఎరువుతో కలిపి వాడే విధానంపై రైతులకు వివరించారు. 20 కిలోల బ్యాక్టీరియా ఎరువు 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి మొత్తాన్ని రెండు, మూడు రోజులు మాగబెట్టి వరి పొలం,మక్క, పప్పు ధాన్యాల పంట చేన్లలలో వాడుకోవచ్చని, ఈ వాడకం వల్ల భూమిలో అచేతన స్థితిలోని భాస్వరం మొక్కకు అంది, మొక్క అందుబాటులోకి వస్తుందని, అప్పుడు భాస్వరం ఎరువుపై నుంచి వేసేది తగ్గుతుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాత్రాజ్ పల్లి వ్యవసాయ విస్తరణాధికారి రాజు, రైతులు రాజు, స్వామి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**– పోస్టల్ బ్యాలెట్ కేంద్రం తనిఖీ**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లోని పోలింగ్ కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన వసతులపై ఆరా తీసి, అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం,




వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు. వేములవాడ అర్బన్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ, తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం ఓట్ చోరీకి పాల్పడుతోంది

**– ప్రజలు తమ ఓట్లను తనిఖీ చేసుకోవాలి**
**– పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు నాగుల రాము గౌడ్**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత ఎన్నికల సంఘం సహకారంతో ఓట్ చోరీకి పాల్పడుతోందని, ప్రజలు తమ ఓట్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని వేములవాడ పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు నాగుల రాముగౌడ్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని 26, 27వ వార్డులో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఓట్ చోరీపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల రాముగౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ఓట్ల దొంగిలింపు జరుగుతోందని,ప్రజలు తమ పేర్లు, కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయో, లేవో స్వయంగా తనిఖీ చేసి ఓట్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముప్పిడి శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ అమృత్ స్కీంతో శ్రీ రామ కాలనీవాసులఐదేళ్ల మంచినీటి సమస్యకు పరిష్కారం.



**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 8**

కేంద్ర మంత్రి బండి సంజయ్ , మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కాలనీ ప్రజలు,బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్.

కరీంనగర్ పట్టణం 39వ డివిజన్ పోచమ్మవాడ లోని శ్రీరామ కాలనీ ప్రజల మంచినీటి కష్టాలకు విముక్తి లభించింది. దాదాపు 5సంవత్సరాల నుండి మంచినీటి సౌకర్యం లేకుండా కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిను కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి అమృత్ స్కీం కింద శ్రీరామ కాలనీ




ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి ఆదేశాలతో కదిలిన మున్సిపల్ అధికారులు అమృత్ స్కిం కింద మంచినీటి పైప్ లైన్ వేసి మంచినీరు సౌకర్యాన్ని కల్పించారు. ఈ మేరకు బిజెపి కాంటెస్ట్ కార్పొరేటర్ మాసం గణేష్, స్థానిక కాలనీ ప్రజలతో కలిసి సోమవారం రోజున కేంద్ర మంత్రివర్యులు మనోహర్ లాల్ కట్టర్ , బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి , నల్ల కనెక్షన్ ను ప్రారంభించారు . ఏళ్ల తరబడి గా కాలనీ ప్రజలు ఎదురుచూసిన మంచినీటి సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి , మున్సిపల్ కమిషనర్ , అధికారులకు బిజెపి కాంటెస్ట్ కార్పోరేటర్ మాసం గణేష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజగోపురాల నిర్మాణాలకు మార్కింగ్

**– ఏర్పాట్లను పరిశీలించిన స్థపతి వల్లి నాయగం**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయ రాజగోపురాల నిర్మాణ పనులకు మార్కింగ్ చేశారు. సోమవారం ఈ పనుల కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి ప్రత్యేక బృందం వేములవాడకు చేరుకుంది. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజగోపురాల నిర్మాణానికి సంబంధించిన మార్కింగ్, నిర్మాణ పద్ధతులు, విస్తీర్ణం, శిల్పకళా ప్రమాణాల పరిశీలన వంటి అంశాలను స్థపతి వల్లినాయగం,ఎస్ఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో ఎల్. రమాదేవి అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈఈ రాజేష్,డీఈ మధు రఘునందన్, ఏఈ కొడిమ్యాల నాగరాజు, వర్ధన్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# డాకూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ హయాంలోనే అభివృద్ధి చేశాం

**తెలుగు వెలుగు , అందోలు ప్రతినిధి:**

అందోలు మండలం డాకూరు గ్రామంలో సోమవారం. బి, ఆర్, ఎస్, పార్టీ సీనియర్ నాయకులు తమ్మలి శ్రీనివాస్, మాజీ, జెడ్పీ, టీ, సీ, అర్జునయ్య, బి, ఆర్, ఎస్, పార్టీ సర్పంచ్ అభ్యర్థి సంపత్ రెడ్డి, తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. బి, ఆర్, ఎస్, ప్రభుత్వం హయంలో డాకూర్ గ్రామం అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.
పదేళ్ల బి, ఆర్, ఎస్, హయాంలో గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, సహకారంతో గ్రామంలో కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చామన్నారు.
గ్రామంలో గతంలో సర్పంచ్ గా, ఎంపిటీసీ గా, కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి ఉండి కూడా ఏ ఒక్క



అభివృద్ధి కార్యక్రమం చేయలేదని విమర్శించారు. పైగా తమ హయాంలోనే అన్ని అభివృద్ధి పనులు చేశామని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్, హయాంలోనే గ్రామంలో డబుల్ బెడ్ రూములు, రోడ్లు, వైకుంఠ ధామాలు, కమ్యూనిటీ భవనాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. బిఆర్ఎస్, పార్టీ సర్పంచ్ అభ్యర్థి వసంత్ రెడ్డికి గ్రామంలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారు ఎన్ని కుట్రలు చేసినా అబద్ధాలు చెప్పినా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరయ్య నాయకులు ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

తెలుగు-వెలుగు

మంగళవారం డిసెంబర్ 9 2025

# నాగిరెడ్డిపల్లి గ్రామంలో దూసుకెళ్తున్న బ్యాట్ ప్రచారం...

- ఇంటింటికి తిరుగుతూ బ్యాడ్ గుర్తుకు ఓటు వేయమని విస్తృతంగా ప్రచారం..
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రవి సురేష్ రెడ్డి
- పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా: డిసెంబర్ 08 తెలుగు వెలుగు**






భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు సర్పంచ్ అభ్యర్థి రావి సురేష్ రెడ్డి నాగిరెడ్డిపల్లి గ్రామంలో పచ్చుమట్ల శివరాజ్ గౌడ్ నేతృత్వంలో విస్తృతంగా చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశిష్ట స్పందన కాలినడకన ప్రతి ఇంటి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బ్యాట్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం గ్రామస్తులు నీరాజనాలు పలుకుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న అభివృద్ధికి భువనగిరి ఎమ్మెల్యే కుమార్ రెడ్డి గ్రామ అభివృద్ధికి డెవలప్ కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటేసి గెలిపించారు రవి సురేష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి సాగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బ్యాట్ గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నన్ను విజేతగా నిలబడాలని కోరారు. అభివృద్ధి గ్రామ రహదారులు పరిశుభ్రత కాలువలు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా వ్యవస్థ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం రేషన్ కార్డులు రైతు భరోసా ఉచిత 200 యూనిట్ల ఉచిత కరెంట్ 500 ల కె సిలిండర్ రావడానికి కృషి చేస్తాను గ్రామాన్ని సస్యశ్యామలంగా ఇలా అనేక సమస్యలు పరీక్షిస్తానని తెలిపారు. ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని కుటుంబ సభ్యుడిగా ఉంటానని ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు కల్పించాలని దానికోసం కృషి చేస్తానని హామీలు ఇచ్చారు. ఒక్క అవకాశం ఇస్తే నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి రావి సురేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ సుక్క స్వామి , జి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు కరుణాకర్ బుక్క సురేందర్ రెడ్డి, కాసాని వెంకటేష్, అశోక్ సుఖ వరలక్ష్మి ఇందిర పద్మ నాయకులు వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**తెలుగు వెలుగు న్యూస్ కోహెడ డిసెంబర్ 8: (కోహెడ ప్రసాదరావు)**




సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్(ఈవిఎం) గోదాం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్శనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈవిఎం గోదాం ను ఎన్నికల నియమావళి ప్రకారం తెరిచారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాల వారీగా మిషన్ లను భద్రపరిచిన ద్వారాలను వాటికున్న సీల్ లను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం అన్ని భద్రత చర్యలు తీసుకుంటున్నామని, గోదాం లోపల, బయట, చుట్టు పరివారం మొత్తం ప్రతిదీ సిసి కెమెరాలో నిక్షిప్తం అవుతాయని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. అనంతరం విజిటర్ వీడియో గ్రఫీ తీశారు.

# మానవత్వం వెల్లు విరిసిన వేళ - పేద అమ్మాయి అంతక్రియలకు

**డిసెంబర్ 8సికింద్రాబాద్ తెలుగు వెలుగు**

## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి నియోజ కవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ ఇంద్రా నెహ్రు నగర్లో అద్దె ఇంట్లో నివసిస్తున్న నిరుపేదరాలైన పార్వతి కూతురు 11 సంవత్సరాల దీపాలి అనారో గ్యంతో ఆదివారం మరణిం చడం జరిగింది. అంతక్రియలకు చేయడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మానవ సేవ మాధవసేవ వాట్సాప్ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజుకి తెలియజేయడంతో సదరు విషయాన్ని తోటి వాట్సప్ గ్రూప్ సభ్యులకు తెలియజేసి మానవతా దృక్పథంతో జంగాల శ్రీరామ్ యాదవ్, పిట్ల నాగరాజ్, మహమ్మద్ రషీద్ సహకారంతో దీపాలి అంతక్రియలకు 11 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని దీపాలి తండ్రి, సోదరికి అందజేశారు. పుణ్య కార్యానికి సహకారం అందించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వాట్సాప్ గ్రూప్ ప్రతినిధులు మహమ్మద్ రషీద్ తో పాటు బాయమ్మ, మల్లేష్, బువ్వమ్మ, పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలె కాంగ్రెస్ సర్పంచ్ ని గెలిపిస్తాయి

**తెలుగు వెలుగు తాడ్వాయి ప్రతినిధి దుబాసి సుధాకర్ డిసెంబర్ 08**

- ఊరట్టం జీపీ లో ఇంటి ఇంటికి కాంగ్రెస్ ప్రచారం



తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గెలుపు కోసం జోరుగా ప్రచారం జరుగుతుంది ఈరోజు ఊరట్టం కన్నెపల్లి కొత్తూరు అమరావతి కాలనీ లలో సుమారుగా 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటి ఇంటికి తిరుగుతూ సర్పంచ్ అభ్యర్థి గా గొంది సరిత గెలుపు కోసం ప్రచారం చేశారు ఇంటి ఇంటి కి ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫ్రీ కరెంటు, ఫ్రీ బస్సు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ళు రైతు భరోసా మొదలైన పథకాలు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు చెర్ప రవీందర్, గజ్జెల ప్రసాద్, బోదెబోయిన సమ్మయ్య, రాజయ్య, కిరణ్,రంజిత్ లింగారావ్,చంద్రశేఖర్, వీరమోహన్ రావు రాజశేఖర్, నేతాజీ పులి గోపాల్ గజ్జెల స్వామి లక్ష్మన్, జంపన్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామస్థుల సహకారంతో విజయం సాధిస్తాం

**తెలుగు వెలుగు డిసెంబర్ 08 చేవెళ్ళ నియోజకవర్గం ప్రతినిధి.**



మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మంగళారం యాదయ్య ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ నన్ను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలబెట్టినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నానరు.. నా యొక్క అభ్యర్థిత్వాన్ని బలపర్చిన మా యొక్క గ్రామస్తులకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానన్నారు.. ఈ యొక్క ఎలక్షన్లో కేటాయించినటువంటి క్రమ సంఖ్య ఒకటి ఉంగరం గుర్తును గుర్తించుకొని ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదిస్తారని మనసారా కోరుకుంటున్నాను.. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానన్నారు..ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# కోతులనడుమ గ్రామంలో దూసుకెళ్తున్న బ్యాట్ ప్రచారం

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ (వకీల్)

**ఎల్కతుర్తి డిసెంబర్ 08 తెలుగు వెలుగు**



ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు విపరీతమైన ఊపందుకుంది సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ (న్యాయవాది) గ్రామంలో విస్తృతంగా చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశిష్ట స్పందన కాలినడకన ప్రతి ఇంటి సందర్శించిన ఎర్రోళ్ల రమేష్ గ్రామస్తులు నీరాజనాలు పలుకుతున్నారు. అభ్యర్థి రమేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పదములో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బ్యాట్ గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నన్ను విజేతగా నిలబడాలని కోరారు. అభివృద్ధి గ్రామ రహదారులు పరిశుభ్రత కాలువలు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా వ్యవస్థ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రావడానికి కృషి చేస్తాను గ్రామాన్ని సస్యశ్యామలంగా ఇలా అనేక సమస్యలు పరీక్షిస్తానని తెలిపారు. ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని కుటుంబ సభ్యుడిగా ఉంటానని ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు కల్పించాలని దానికోసం కృషి చేస్తానని హామీలు ఇచ్చారు. ఒక్క అవకాశం ఇస్తే కోతులనడుమ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ న్యాయవాది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

**తెలుగు వెలుగు డిసెంబర్ 8 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**

ఐఏఎస్ ఆమ్రపాలి కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది గతంలో




ఆమ్రపాలిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు స్టే విధించింది క్యాట్ జారీ చేసిన ఈ ఉత్తర్వులను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది దీంతో ఆమ్రపాలికి కేటాయింపు విషయంలో తాత్కాలికంగా అడ్డంకి ఎదురైంది తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా ఈ సందర్భంగా హైకోర్టు ఐఏఎస్ ఆమ్రపాలికి కౌంటర్ ప్రతివాదన దాఖలు చేయాలని సూచించింది అనంతరం ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు తెలిపింది హైకోర్టు తాజా ఉత్తర్వులతో ఈ ఐఏఎస్ అధికారిణి కేటాయింపు వ్యవహారం మరోసారి వార్తల్లో నిలిచింది.

# బిఎన్ తిమ్మపురం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనధృవీకరణ పత్రం తీసుకున్న ఎడ్ల వెంకట్ రెడ్డి

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





బిఎన్ తిమ్మపురం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఈ రోజు రిటటర్నింగ్ ఆఫీసర్ నుండి బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ధృవీకరణ పత్రం తీసుకున్న ఎడ్ల వెంకట్ రెడ్డి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఏకగ్రీవ ఎన్నికకు పార్టీలకు అతీతంగా సహకరించిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు,గ్రామ యువకులకు, అక్కచెల్లెమ్మలకు, అందరికి పేరుపేరునా నా నమస్సుమంజలి తెలియజేస్తున్ననని అన్నారు. ఇక నా తక్షణ కర్తవ్యం ప్రభుత్వ సహకారంతో మన అన్ని రకాల నష్టపరిహారాన్ని రాబట్టడం, మరియు నూతన గ్రామాన్ని అన్నిరకాలుగా అన్ని హంగులతో అభివృద్ధి చేయడమే నా లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. అలాగే వారితోపాటు 2వ వార్డు కవిత, 6వ వార్డు జిన్నా నరసింహ, ఎన్నికయ్యారు.

ఇట్టి కార్యక్రమంలో ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మరియు బి ఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఉడుత శారద ఆంజనేయులు, మరియు సమ్మ, మోరే నర్సిరెడ్డి, డొంకేన అశోక్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతికి శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన డాక్టర్స్ స్రవంతి భవాని లను అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్

**తెలుగు వెలుగు న్యూస్ : డిసెంబర్ 8 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**



పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన ఒక 28 సంవత్సరాల యువతి శనివారం సాయంత్రం తీవ్రమైన కడుపు నొప్పి రక్తస్రావంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగింది. రెండు రోజుల చికిత్స తర్వాత సోమవారం స్కానింగ్ చేసి అండాశయం మెలికపడింది అని గుర్తించి వెంటనే శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. ఈ శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ స్రవంతి , డాక్టర్ భవాని ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎలాంటి శస్త్ర చికిత్సలయిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారు కావున ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఒకే చోట ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు...?

- అసలు అభ్యర్థి ఎవరు...?
రెబల్ అభ్యర్థి ఎవరు...?
- అయోమయంలో తలలు పట్టుకుంటున్న ఓటర్లు...!

పినపాక, డిసెంబర్ 8,
తెలుగు వెలుగు న్యూస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో సుమారు 400 ఓటర్లు ఉన్న సీతారాంపురం పంచాయతీలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. స్థానిక పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. ఒకరిని విత్ డ్రా చేయించగలరని నమ్మకంతో నామినేషన్ వేయించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక పెద్దలు ఊహించని విధంగా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ విత్ డ్రా చేసుకోకుండా బరిలో నిలిచారు. అసలు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎవరు....? రెబల్ అభ్యర్థి ఎవరు...? అనేది అర్థం కాక తల్లులు పట్టుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా కాటిబోయిన అనిత, నాలి అనిత అభ్యర్థులు పోటీలో నిలబడటం స్థానిక ఓటర్లను అయోమయానికి గురిచేస్తుంది. స్థానిక నేతలు ఎటువంటి చొరవ చూపకపోవడం మూలాన ఈ పరిస్థితి నెలకొన్నదని స్థానిక ఓటర్లు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ప్రచారాలు ముమ్మరంగా కొనసాగుతున్న వేళ పార్టీ నాయకుల ఫోటోలతో బ్యానర్లు కొట్టించటం, కరపత్రాలను పంచటం వలన స్థానిక ఓటర్లను అయోమయానికి గురి చేసే పరిస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్నా కూడా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టి సారించకపోవడం మూలాన ఈ పరిస్థితి నెలకొన్నదని, పంచాయతీ ఎన్నికల అనంతరం వెలువడే తుది ఫలితాల్లో ఊహించని ఫలితాన్ని చవిచూసినట్లయితే ఆ పరిణామాలకు ఎవరు బాధ్యత తీసుకుంటారని దీనిపై ఎవరూ చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది. ఇకనైనా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, స్థానిక పార్టీ పెద్దలు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, పార్టీ అభ్యర్థి ఎవరో అనేది తేల్చాలని లేని పక్షంలో పార్టీ తీవ్ర నష్టాన్ని చవిచూస్తుందని కాంగ్రెస్ కార్యకర్తలు, సీతారాంపురం పంచాయతీ ఓటర్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచినప్పుడే సంక్షేమ ఫలాలు మరింత ప్రజలకు అందుతాయి.

## బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రోత్నక్ ప్రమోద్ కుమార్

భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డ్ సభ్యులు గెలవాలని సర్పంచ్ అభ్యర్థి ఎల్లాముల శాలిని జంగయ్య యాదవ్ ని, వార్డు సభ్యులను గెలిపించాలని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో ఆరు గ్యారెంటీల తో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయి. ఉచిత బస్సు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టబడుతుందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు వార్డు సభ్యులు గెలిచినప్పుడే గ్రామం మరింత అభివృద్ధి జరుగుతుందని మన



స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకోగలుగుతామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించినట్లయితే ప్రభుత్వం మరింత దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరసింహ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ జిల్లా నాయకులు పిట్టల బాలరాజ్ ఒడిచర్ల కృష్ణ యాదవ్, హీరేకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎల్లముల జంగయ్య యాదవ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పట్ట బాలకృష్ణ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబర్ అభ్యర్థులు వెంకటేశం, కొండాపురం రామచంద్రయ్య, జిట్ట కొండల్, జిట్ట వెంకట్ రెడ్డి, బబ్బురి ఇందిర, ఎల్లంల శిరీష, ఐత రాజు సావిత్రమ్మ నాయకులు సురుపంగ నర్సింహా, సురుపంగ జంగయ్య బబ్బురి వెంకటేశం. బండి మహేష్ మరి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈ వి ఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు,

- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

తెలుగు వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్
డిసెంబర్ 8, 2025:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈ వి ఎం గోదామును మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు



ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని



తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎల్కతుర్తి లో పోలీసుల విస్తృత తనిఖీలు

- ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై కఠిన చర్యలు
- సి ఐ పులి రమేష్ ఆద్వర్యంలో తనిఖీలు

ఎల్కతుర్తి డిసెంబర్ 8తెలుగు వెలుగు

ఎల్కతుర్తి మండలం కేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని ఎల్కతుర్తి మండల పరిధిలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో భారీగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలపై కఠిన తనిఖీలు



నిర్వహించారు. కార్లు, ఆటోలు, వ్యాన్లు, బస్సులు తదితర వాహనాలను ఆపి సవివరంగా దర్యాప్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్, వంగర ఎస్ఐ తదితర పోలీసులు పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కొనసాగిస్తున్నామని



అధికారులు తెలిపారు. అక్రమంగా నగదు, మద్యం, విలువైన వస్తువుల రవాణా, ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఇలాంటి తనిఖీలు మరింత ముమ్మరం చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# నవం కృష్ణ ను భారీ మెజారిటీ తో గెలిపించాలి

- ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి ప్రచారం..
- పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్

తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామం లో ప్రచారం కార్యక్రమం లో పాల్గున్న పీసీసీ ప్రధాన



కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడు తు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు క్రింద 110 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం జరిగింది అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు అండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి



అని తెలిపారు ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్. ఈరాపాక నర్సింహా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు పడిగేలా ప్రదీప్ బింగి నరేష్ తదితరులు పాల్గున్నారు.

# కాల్వపల్లిలో జోరందుకున్న స్థానిక ఎన్నికల ప్రచారం.....

తెలుగు వెలుగు ప్రతినిధి దుబాసి సుధాకర్ 08 .12.2025




ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం......కాల్వపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కోరగట్ల సృజన - వెంకన్న గార్ల కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు......గ్రామ బొడ్రాయి దగ్గర కొబ్బరికాయ కొట్టి ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరిగినది మంత్రీ వర్యులు సీతక్క ఆశీర్వాదంతో జోరుగా కొనసాగుతున్న ప్రచారం.కాల్వపల్లి సర్పంచ్ అభ్యర్థి కోరగట్ల సృజన - వెంకన్న గార్ల గెలుపు తథ్యం....మండలంలోని కాల్వపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కోరగట్ల సృజన - వెంకన్న గార్ల కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు....ప్రచారంలో భాగంగా కాల్వపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ అభ్యర్థి కోరగట్ల సృజన - వెంకన్న గార్లకు ప్రజలు ఎక్కడికెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారు....అధికార పార్టీ కి ఓటే ద్దాం , కాల్వపల్లి గ్రామ అభివృద్ధికి ఓటేద్దాం అనే నినాదంతో ప్రజల ముందుకు వెళుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న

# పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో మేనిఫెస్టో లేని సర్పంచ్ అభ్యర్థులు

- అసలు పట్టణ కేంద్రాన్ని ఏరకంగా అభివృద్ధి చేస్తారో తెలియక అయోమయంలో పోనకల్ ఓటర్లు ప్రజలు

ఖానాపూర్ నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 08

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం పొనకల్ పట్టణ కేంద్రంలో స్థానిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులు ఇప్పటివరకు పట్టణ కేంద్రాన్ని ఏరకంగా అభివృద్ధి చేస్తారో ఓటర్లకు ప్రజలకు తెలియజేయక పోవడంతో పట్టణ ప్రజలు అయోమయంలో ఉన్నారు.




పొనకల్ సర్పంచ్ అభ్యర్థులను ఇద్దరు ఇంతకుముందు మాజీ సర్పంచులే అయినప్పటికీ వారు గతంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోక పోవడం మళ్లీ ఎం అభివృద్ధి చేస్తారొ తెలియ జేయకపోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

గతంలో కూడా ఇలాంటి మేనిఫెస్టో లేకుండా అధికారంలోకి వచ్చిన సర్పంచులు ఈసారి కూడా ఎలాంటి మేనిఫెస్టో లేకుండా రావడం పట్టణ ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది ఇప్పటికైనా వారు పొనకల్ పట్టణాన్నిఎలా అభివృద్ధి చేస్తారో తెలియజేయాలని పట్టణ ఓటర్లు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన వీరాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల డిసెంబర్ 08 తెలుగు వెలుగు జిల్లా ప్రతినిది



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన వీరాపూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దిండిగాల గంగవ్వ రామస్వామి,ఉప సర్పంచ్ నర్సరెడ్డి వార్డు సభ్యులు. ఈ సందర్భంగా నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి,అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,ఇంతియాజ్,చెట్పల్లి సుధాకర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కుర్మపల్లె గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి తెలుగు వెలుగు



మండలంలోని పెద్ద కుర్మపల్లె గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మావురం సుగుణ దామోదర్ రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారిని కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కలవగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజల ఋణం తీర్చుకునేలా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, గొల్లె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456